నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

శనివారం నవంబర్ 16, 2024

శంభునిగుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోళ్లకల్ శంభుని గుడిని స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడిని అభివృద్ధి పరిచేలా మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. గుడికి దర్శనానికి



వచ్చే భక్తులకు ప్రక్కనే ఉన్న పల్లెప్రకృతివనం ఇబ్బందికరంగా ఉందని, దానిని ఇక్కడ నుంచి మరొక చోటికి మార్చాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, నాయకులు ధనుంజయ్, శ్రీకాంత్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు ఇల్లంద రాజరాజేశ్వర ఆలయంతో పాటు చరిత్రాత్మక రామలింగేశ్వర, లక్ష్మీనరసింహ దేవాలయాల ప్రాంగంలో దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారి ఆకేరు ఒడ్డున ఉన్న రాజరాజేశ్వర ఆలయంలో భక్తులు సంఖ్యలో పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు దీపారాధనలు చేశారు.

కాలభైరవ ఆలయాన్ని సందర్శించిన అఘోరీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

కార్తీక పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్న పేట మండలం ఇల్లంద కాలభైరవ ఆలయంలో శుక్రవారం అఘోరి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ



సందర్భంగా అఘోరి మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కోసమే తాను దేశంలోని అన్ని ఆలయాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం తన ప్రాణాలనైనా అర్పిస్తానన్నారు. గోహత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్‌గా భాస్కర్

నవతెలంగాణ-పర్వతగిరి

మండ లంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన జంగిలి భాస్కర్‌ను తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీ నర్‌గా నియామకమయ్యారు. శుక్రవారం



నియామక పత్రాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయానికి రూ.లక్షల విరాళం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని రంగనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలోని గ్రానైట్ కోసం శుక్రవారం గోషికొండ సుధాకర్ శకుంతల దంపతులు రూ.2 లక్షల విరాళాన్ని



ప్రకటించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో సత్యనారాయణ వ్రత ఉత్సవాలను నిర్వహించగా సుధాకర్ దంపతులు పాల్గొని విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట్రావు, దేవాలయ మాజీ అధ్యక్షుడు వంగరి రవి స్థానిక నాయకులు అంబి సాంబరాజు, నరేందర్, ప్రభాకర్, సమ్మక్క, రోజా, సృజన, అర్చకులు కృష్ణమాచార్యులు, గడ్డం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ- పర్వతగిరి

కుటుంబ సమగ్ర సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలోని పద్మశాలి వీధిలో శుక్రవారం నిర్వహి



స్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమారేటర్లకు తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సూపరింటెంట్ రూపేష్, ఎంపీఓ పాక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు రఘు, దయాకర్, కారోబార్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ఛైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన నరుకుడు వెంకటయ్యను ఘనంగా సన్మానించారు.




శుక్రవారం కట్య్రాల గ్రామంలో తన నివాసం వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికయాల వివేకానంద, జిల్లా కో కన్వీనర్ జంగలి భాస్కర్, మండల కన్వీనర్ మంద అమరేందర్, నాయకులు చింత మురళి, దుప్పెల్లి రమేష్, తుమ్మల రాజు పాల్గొన్నారు.

ప్రతిమ మెడికల్ కాలేజీకి పార్థివదేహం అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ

అనారోగ్యంతో గత వారం రోజులుగా నగరంలోని ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గడ్డం శైలజ (35)అనే మహిళ శుక్రవారం మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో తెలం గాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ నేతృ త్వంలో శైలజ పార్థివ దేహాన్ని ఆరేపల్లి సమీపంలోని ప్రతిమ మెడికల్



కాలేజీకి అప్పగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోనరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ శరీరదానంతో వందమందికి పైగా బావి వైద్యులు వైద్య విద్యను నేర్చుకుంటారని, శాస్త్ర పరిశోధనకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పార్థివదేహాన్ని కాల్చడం, పూడ్చడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. మరణం అంతరం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి శరీరదానం చేసి జీవితాలను ధన్యం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమాజ హితం కోరి పార్థివ దేహాన్ని దానం చేసిన శైలజ భర్త కిరణ్‌కుమార్, కుమారులు సాయికుమార్, గౌతమ్‌కు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజమౌళి సలహాదారు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకుకు గరిష్ట ధర

నవతెలంగాణ-నెక్కొండ

కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు మద్దతు ధరను పొందాలని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్,



ఈదునూరి సాయికృష్ణ, సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, దుదిమెట్ల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి, మాజీ ఉప సర్పంచ్ వీరభద్రయ్య, రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

తూకంలో కోతలు..మిల్లర్ల దగా

నేటికీ ప్రారంభం కాని చెల్లింపులు

బోనస్‌పై రైతన్నల్లో అపనమ్మకం

కొండపర్తిలో బారదాను కొరత

సంచులు ఇవ్వమన్నా ఇవ్వని సిబ్బంది

టార్పలిన్లు ఎవరికివారే..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్న రైతులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలో ఐకెపి నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని 'నవతెలంగాణ' శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా 40 కిలోల ధాన్యం సంచిలో 1కిలో అధికంగా ధాన్యాన్ని తూకం వేస్తూ రికార్డుల్లో మాత్రం 40కిలోలుగానే నమోదు చేస్తున్నారు. ఇదిలావుంటే సంబంధిత రైస్‌మిల్లుల్లో 40కిలోల సంచిలో 2-3కిలోలు అదనంగా తీసుకుంటూ 40కిలోలుగానే నమోదు చేసుకుంటుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రంలో 1-2 కిలోల మేరకు కోత కోస్తుంటే సంబంధిత రైస్‌మిల్లులో మాత్రం 3కిలోలకుపైగా ప్రతి బస్తాకు కోత పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున మోసం చేస్తున్నా సర్కార్ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

అక్టోబర్ 31వ తేదీన కొండపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రారంభించారు. నవంబర్ 9వ తేదీ నుండి ఇక్కడ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 223 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. గురువారం నాటికి 2,209 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం 23 మంది రైతుల నుండే మాత్రమే ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. కొండపర్తి కొనుగోలు కేంద్రంలో ఈ సీజన్‌లో 12వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. గత ఏడాది 8,500 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

అరకొర వసతులే..

కొనుగోలు కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు వేయాలని అధికారులు ఆదేశించినా అలాంటి ఏర్పాట్లు ఏమి జరుగలేదు. కొండపర్తి రైతువేదిక వద్దనే గ్రామానికి చెందిన సరస్వతి గ్రామైఖ్య సంఘం నేతృత్వంలో ఈ కొనుగోలు కేంద్రం పని చేస్తుంది. ఇక్కడ 30 టార్పలిన్లు అందుబాటులో వున్నాయని సంఘం కార్యదర్శి కంజర్ల గీత 'నవతెలంగాణ'కు తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడవకుండా వీటిని వినియోగించుకోనున్నట్లు చెప్పారు. కానీ రైతులు ఎవరికివారే సొంతంగా టార్పలిన్లు తెచ్చుకొని ధాన్యం ఆరబోసుకుంటున్నారు. ప్యాడీ క్లీనర్ ఒకటి వున్నా అది నిరుపయోగంగానే వుంది. దాన్ని ఎవరూ వినియోగించక పోవడం గమనార్హం. వేయింగ్ మిషన్లు మార్కెటింగ్ అధికారులు రెండు సమకూర్చినా, అందులో ఒకటి చెడిపోగా, మరొకటి ఇల్లందు మార్కెట్ నుండి తీసుకొని రెండింటితో తూకం వేస్తున్నారు. తేమను నమోదు చేసే పరికరాలు రెండున్నాయి. కొనుగోలు కేంద్రంలో తాగునీటి వసతిని మాత్రమే కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

మిల్లర్ల దగా..

కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని లోడింగ్ చేయించి కేటాయించిన రైస్‌మిల్లు వద్దకు వెళ్లాక అక్కడి సిబ్బంది తిరిగి ధాన్యాన్ని తూకం వేస్తున్నారు. 40కిలోల బస్తాకు అదనంగా 3కిలోల ధాన్యాన్ని తూకం వేసుకుంటున్నారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం, చెత్తాచెదారం పేరిట 3-4కిలోల మేరకు తూకంలో కోత కోస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

తూకంలో కోతలు..

రైతులు తీసుకువచ్చిన ధాన్యం 40కిలోల బస్తాలో తూకం వేసే క్రమంలో 41.50 కిలోల మేరకు ధాన్యం తూకం వేస్తూ 40 కిలోలుగా రికార్డు చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని స్వయంగా 'నవతెలంగాణ' పరిశీలించింది. ఈ విషయమై ప్రశ్నిస్తే గన్నీ, చెత్తా చెదారం కలిపి 1కిలో కోతపెడుతున్నట్లు చెబుతున్నారు. 'నవతెలంగాణ' స్వయంగా రంగంలోకి దిగడంతో బస్తాకు కేవలం 1-1.50 కిలోలను మాత్రమే కోత కోశారు. వాస్తవానికి 2కిలోల మేరకు కోత కోస్తున్నారని రైతులు తెలిపారు.

నేటికీ ప్రారంభం కాని చెల్లింపులు..

ధాన్యం కొనుగోలు చేయగానే 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు సర్కార్, అధికారులు చెబుతున్నా ఇందుకు భిన్నంగా కొనుగోళ్లు ప్రారంభించి వారం రోజులైనా నేటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం గమనార్హం. దీంతో రైతులు కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

సంచులేవీ..?

కొండపర్తి కొనుగోలు కేంద్రానికి 40 వేల గన్నీస్ సంచులు అవసరం. ఇప్పటి వరకు కేవలం 10 వేల సంచులు మాత్రమే ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారంనాటికి ఇక్కడ వున్న సంచులన్నీ అయిపోయే అవకాశముంది. మళ్లీ సంచులు వచ్చే వరకు ధాన్యం తూకం నిలిచిపోనుంది.

ఈ-బిల్లింగ్‌లో తీవ్ర జాప్యం

రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయగానే ఈ-బిల్లింగ్ చేసి ట్రక్‌షీట్‌ను మిల్లర్ వద్దకు పంపాల్సి వుంటుంది. ఓపిఎంఎస్ గురువారం నుండే ప్రారంభించారు. 9వ తేదీ నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసినా ఓపిఎంఎస్ మాత్రం 6 రోజులు ఆలస్యంగా ప్రారంభించడం గమనార్హం. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకం వేసి ట్రక్‌షీట్‌ను మిల్లర్‌కు పంపించాక, అక్కడ మిల్లర్లు కూడా తూకం వేసి ట్రక్‌షీట్‌ను తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపుతున్నారు. కొనుగోలు కేంద్రం, మిల్లర్లు ఇద్దరు కూడా ఓపిఎంఎస్‌లో డేటాను నమోదు చేశాక, సివిల్ సప్లయిస్ జిల్లా డిఎం బోనస్‌కు సంబంధించిన మొత్తాన్ని లాగిన్ ద్వారా నమోదు చేయాల్సి వుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం సంబంధిత రైతు ఖాతాకు డబ్బులు జమ చేయనుంది. కొండపర్తి గ్రామంలో వారం రోజులైనా నేటికీ ఎవరికీ డబ్బులు జమ కాలేదని రైతులు తెలిపారు.

15 రోజుల నుండి ఇక్కడే ఉన్నం : వల్లెం రవీందర్‌రెడ్డి (రైతు, కొండపర్తి)



15 రోజుల నుండి వడ్లను ఇక్కడ్నే ఎండబోసినం.. రెండ్రోజుల నుండి ఎండలు బాగున్నయ్.. టార్పలిన్లు మాయి మేమే తెచ్చుకొని ఎండ పోసుకుంటానం..బస్తాలు మాత్రమే ఇస్తాంండ్రు.. దారాలు ఇస్తమన్నరు.. ఇప్పుడిస్తలేరు.. మేమే కొనుక్కొచ్చుకుంటానం..

టార్పలిన్లు ఇస్తలేరు.. : వడ్డేపల్లి చంద్రయ్య (రైతు కొండపర్తి)



నాలుగు రోజుల నుండి వడ్లు ఇక్కడ ఎండపెట్టుకున్న.. టార్పలిన్లు సెంటరోళ్లు ఇస్తలేరు. నేనే టార్ప లిన్లు తెచ్చుకొని వడ్లను ఎండ పెట్టుకున్న.. ఇంక వాళ్లు టార్పలిన్లు కూడా ఇత్తరా..? సంచులు ఇండ్లల్ల ఏసుకున్నరు..

బోనస్ ఇయ్యడు.. : గద్దల ఆదాము (రైతు కొండపర్తి)



సర్కారు బోనస్ ఇయ్యడు.. మాకు తెలుసు.. రైతుబంధు ఇచ్చిండా.. ఇయ్యలే కదా.. వారం రోజుల నుండి కొంటాండ్రు.. ఇప్పటి వరకు డబ్బులు పడలే.. 8రోజుల క్రితం వడ్లు పట్టుకొచ్చినా.. తేమ బాగున్నది ఎండపెట్టమన్నరు.. నిన్న తేమ పరీక్ష చేసి ఫర్వాలేదు.. సంచులు ఇయ్యండని మేడం చెప్పింది.. వీళ్లు ఇస్తలేరు.. ఏందంటే ఆగు ఆగు.. అంటుండ్రు.. సంచులు వాళ్ల ఇండ్లల్లో పెట్టుకుంటాండ్రు.. ముఖం తెల్లగున్నోళ్లకు సంచులిత్తాండ్రు.. నాలాంటోనికి ఇత్తలేరు..

రాష్ట్రస్థాయి వాలీబాల్ జల్లి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి జరుపుల లోకేష్ ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరచారి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు బిక్షపతి తెలిపారు. ఈ నెల 13వ తేదీన వరంగల్‌లోని ఓసిటిలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్-14 బాలుర విభాగంలో వాలీబాల్ క్రీడలో జల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జరుపుల లోకేష్ అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలు ఈ నెల 16, 17, 18 తేదీలలో మెదక్ జిల్లా చేగుంటలో జరిగే ఎస్‌జిఎఫ్‌ఐ వాలీబాల్



టోర్నమెంట్ కంసెలక్షన్స్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి లోకేష్‌ను పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులు జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, పద్మావతి, సుభాష్, అమ్మఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సుజాతలు అభినందించారు.

శ్రీనివాసచారి 82వ జయంతి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మండల జేఏసీ కన్వీనర్ ఉద్యమాన్ని ఏకతాటిపై నడిపిన మాజీ డిప్యూటీ ఈఓ డింగిరి శ్రీనివాసాచారి 82వ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక ట్యుటోరియల్‌లో 1994-95 క్లాస్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. డింగిరి శ్రీనివాసాచారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి శ్రీనివాసచారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డింగిరి



శ్రీనివాస్‌చారి కుమారుడు శేష పవన్, కందిక చెన్నకేశవులు, మంకాల యాదగిరి, సుధనపు ఉపేందర్, ప్రసాద్, ఈదునూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని తురుకల సోమారం గుంటూరు పల్లి గ్రామానికి చెందిన చౌడ రాఘవులు, చౌద లక్ష్మీ నారాయణ అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం రోళ్లకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి సత్తయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కల్లెడ గ్రామానికి చెందిన చెనమాల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల రావు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయంలో నిత్య అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని సీతారామాంజనేయ హరి హర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం నిత్యఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలిశాల ఆనంద్‌కుమార్, దాసరి రాజేష్ మాట్లాడుతూ నేటి నుండి 41 రోజుల పాటు నిత్య అన్న దాన కార్యక్రమం కొనసాగు తుందన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి నందకుమార్ 11క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు. ఒక్కరోజు అన్నదాన ఖర్చు రూ.4016గా నిర్ణయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచన ఏకంబ్రం, కూచన రవీందర్, సదానందం, వెంకట నారాయణ, శ్రీధర్, రవి, కోటి, సుందర్, రాజేందర్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, పోలీసు కమిషనర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా / సుబేదారి

ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీవాకడే శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం, కాజీపేట ఆర్వోబీని కలెక్టర్లు, సీపీ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇండోర్ స్టేడియంలో పక్షుల బెడదా,పైకప్పు తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తోసుకుని రాగాతక్షణమే మరమ్మత్తులు చేయిస్తానని, అధికారులకు నిత్యం క్రీడాకారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఉల్లాసభరిత వాతావరణంలో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్‌యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికారసంస్థలో ఉద్యోగాలు

నవతెలంగాణ-సయింంనగర్

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉద్యోగాల భర్తీకై జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీవీ.నిర్మల గీతాంబ నోటిఫికేషన్ జారీ చేసినట్లు సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్ తెలిపారు. స్టెనోగ్రాఫర్ ఒక పోస్టు, టైపిస్టు ఒక పోస్టు, రెండు రికార్డ్‌అసిస్టెంట్ పోస్టుల భర్తీకై ప్రకటన జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 23న సాయంత్రం 5 గంటలలోపు రిజిస్టర్‌పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ-వరం గల్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ చిరునామాకు పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు వరంగల్‌జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. నియామక ప్రక్రియకు సంబంధించి అన్ని అంశాలను వరంగల్ జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియచేస్తామని వ్యక్తిగత సమాచారం ఇవ్వబడదని ఆయన తెలిపారు.

పుస్తకాలను ప్రతీ ఒక్కరు చదవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా హనుమ కొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 2వ రోజు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కిట్స్ కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ కె.ఇంద్రసేనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠకులకు విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయాలతో తనకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు. సోషల్ వెల్ఫర్ డిపార్టుమెంటు రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమౌళి హాజరై విద్యార్థులకు పుస్తకాల గొప్పతనం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కె.శశీజాదేవీ, డిప్యూటీ లైబ్రరీయన్ కె.కరుణకుమారి, లైబ్రేరియన్స్‌మాల్సూరు, పురుషోత్తంరాజు, జూనియర్ అసిస్టెంట్‌సంతోష్‌కుమార్, టైపిస్ట్ కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ గుడి బండల్‌లో ప్రమాదావశత్తు అగ్ని ప్రమాదంలో ధ్వంసమైన తాటి రజిత, సదానందం ఇంటిని పరిశీలించి, తక్షణ సహాయం కింద రూ.5వేలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అందించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సహాయం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనంకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు తక్కళ్లపల్లి మనోహర్, నాలుబోలా సతీష్, శివ, తరుణ్, సందీప్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లేబర్ కార్డు దారులకు శుక్రవారం ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, కరిష్మలు 60 మందికి బిపి, షుగర్, థైరాయిడ్, కిడ్నీ, లివర్, ఈసీజీ వంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాయంపేటలో సుమారు 2వేలకు పైగా లేబర్ కార్డుదారులు ఉన్నారని, పలు మార్లు రక్తపరీక్షల శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేశామని తెలిపారు. ఇంకా 755 మందికి పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. కార్మికుల ఆరోగ్యం కాపాడమే ధ్యేయంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, రక్త నమూనాలు సేకరించి రిపోర్టులు అందజేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా మరలా నిర్వహించే శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.

ఘనంగా జీఎస్ఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, నాయకులు జిన్నా ప్రతాప్‌సేనారెడ్డి, చింతం రవి, దుబాసి కృష్ణమూర్తి, జంగారెడ్డి, ఐలయ్య, డిటిరెడ్డి, ప్రపంచ రెడ్డి, వీరన్న, రాజేందర్, శాంత, రవి, ఆదిరెడ్డి, రమేష్, బిక్షపతిలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ-పరకాల టౌన్

పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ భవాని కుంకుమేశ్వరస్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆనందంగా వుండాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ మనందరిపై ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నడికూడ : మండలంలోని నర్సక్కపల్లిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తాళ్లపెల్లి వజ్రమ్మ ఆధ్వర్యంలో నాగదేవుని ఆలయంలో హోమ గుండాలు కాల్చి, దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ కోమల, తాళ్లపల్లి వసంత, తాళ్లపల్లి కళ్యాణి, కాంగ్రెస్ నాయకుడు బుర్ర సురేందర్ గౌడ్, జీజ బాయ్ అలాగే గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ, శ్రీ వెంక టేశ్వర ఆలయ సముదాయాల్లో ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ సుప్రభాతసేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీరమా సత్యనారాయణస్వామి వ్రతాన్ని వేద మంత్రోచ్ఛా రణ మధ్య నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. పెద్దకోడెపాక గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అనుదీప్‌శర్మ ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు : నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ సంక్షేమపథకాల అమలులో అలసత్వం వద్దని, ప్రజాప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప నిచేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో జీడబ్ల్యుఎంసీ పరిధిలోనికాజీపేట మండలం 31,47,48,61,62,63 డివిజన్‌లలోని 48 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.48,05,568 లు విలువైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఇంకా రాని వారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన చెక్కులు కూడా అందించడం జరుగుతుందన్నారు. ప్రజల కు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగాప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీరాజాలి, మామిండ్ల రాజు ,మాజీ కార్పొరేటర్లు అబూబకర్, సుంచు అశోక్,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్, అసగర్, రమేష్, మహిళా అధ్యక్షులు నిలమ్మ, రజియా బేగం, నాయకులు ఇప్ప శ్రీకాంత్, బైరబోయిన రమేష్, కూకట్ల రమేష్, జక్కుల నవీన్, బైరబోయిన అశోక్, ప్రశాంత్,పోగుల శ్రీనివాస్,క్రాంతి,భరత్,నవీన్,సమ్మయ్య, రవితేజ, రమేష్, తహసీల్దార్ భావ్‌సింగ్‌లు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు : డీఎంహెచ్ఓ

- రాత్రి వేళల్లో వైద్య సేవలు అందించడానికి కృషి
- డిసెంబర్ 10 నాటికి అందుబాటులో 108 అంబులెన్స్



నవతెలంగాణ-శాయంపేట

వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వర్తించాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల కోసం ఆన్‌లైన్‌లో ఇండెంట్ పెట్టాలని సూచిం చారు. పీహెచ్‌సీ పరిసరా లు శుభ్రంగా లేవని, పంచా యతీ సెక్రటరీ రత్నాకర్‌కు ఫోన్‌చేసి మల్టీ పర్పస్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు. పిహెచ్‌సిలో ముగ్గురు సూపర్‌వైజర్లు, ఐదుగురు హెల్త్‌అసిస్టెంట్లు, పల్లె దావఖానలో ఐదుగురు డాక్టర్లు ఉన్నారని, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నూతన నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలతో వైద్య సిబ్బందిని అప్రమ త్తం చేస్తామని అన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్లు లేరని, డాక్టర్లు కూడా దీనిపై శ్రద్ధ చూపకపోవడం, ట్రైనింగ్ తీసుకోకపోవడంతో, క్యాంపు షెడ్యూలు ఇవ్వడం లేదని, ఎక్కువగా ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు జరుగుతున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో పిహెచ్‌సిల్లో రేబిస్‌వ్యాక్సిన్సు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలోని 6 పీహెచ్సీలను 24/7 రాత్రి వేళల్లో వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2019లో శాయంపేట పిహెచ్‌సీలో చివరి డెలివరీ జరిగిందని, క్వాలిఫైడ్ సిస్టర్‌లో ఉన్నా కూడా డాక్టర్ల సలహాతో డెలివరీ చే యవచ్చన్నారు. జిల్లాలోని 74 సబ్ సెంటర్ నూతన భవనాలు పూర్తి చేయడానికి 23నసంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 10 నాటికి శాయంపేటకు 108 అంబులెన్స్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.

ఆశా కార్యకర్తలు వైద్య సేవలకు మూల స్తంభాలని, వారు సక్రమంగా పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దళిత పేదలకు ప్రాధాన్యతనివ్వాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-సయింంనగర్

దళిత కుటుంబాల్లో ఉన్న పేదలను మొదటగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ కోరారు. కెవిపిఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రాంనగర్ సుందరయ్య భవనంలోని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మూడుసు నారాయణ అధ్యక్షత న ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఆరు గ్యారంటీలతో ఎన్నికల ముందుకు వచ్చిన పార్టీ , ఇప్పటికీ వెనుకబడిన తరగతులకు కావాల్సిన ఆర్థిక పునాదిని మెరుగు పరిచే పరిస్థితి కనపడటం లేదని అన్నారు. గతంలోని 342 జీవో ప్రకారం దళితులకు 100యూనిట్లు ఫ్రీ కరెంట్ ని రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అని ప్రభుత్వం ఒక గ్యారెంటీని తీసుకొచ్చి ,మిగతావి గాలికి వదిలేసిందన్నారు.

ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా సర్వేచేసి ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటనచేసినా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లమంజూరులో మొదటిగా దళితులకు ప్రాధాన్యతనివ్వాలని, అలాగే ఇంతకుముందు ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములను, దళితులకి మూడెకరాల భూమి పథకాన్ని, ఎస్సీ ,ఎస్టీ సబ్‌ప్లాన్ ఎస్సీ కార్పొరేషన్ నిధులని దళిత బం ధు పథకం మార్చి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అభయ హస్తం పేరుతో రూ.12 లక్షలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చివ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు జిల్లా అధికారులకు ఎలాంటి అధికారాలు, ఆ స్కీమ్ అమలుపై ఆదేశాలు లేవన్నారు.

గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరించడం వలన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికిరాని పరిస్థితి కనబడుతుందని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మొదటి దశలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని మంద సంపత్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల చందర్, ఆలకుంట మల్లయ్య శీలం శ్రీనివాస్, హర్షం రాముకి, సుభద్ర, విజయ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మాయమైన సంక్షేమం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్‌పాలలో సంక్షేమం మాయమై అభివృద్ధి దూరమై తెలంగాణ ఆగమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్‌తో కలిసి మాట్లాడుతూ దాడి చేశారన్న నెపంతో రైతులనుఅరెస్ట్ జేసి, జైలుకు పంపారని కానీ కలెక్టర్ ప్రతీక్ జైన్ దాడి జరగలేదన్నారు. ఈ కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు ప్రతీకార పాలనగా మారిందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అని ఇండ్లు కూల్చివేస్తూ రైతులను అరెస్టులు చేస్తూ ప్రశ్నించి ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తున్నారన్నారు. మరోసారి ఎమర్జెన్సీ రోజులను గుర్తుతెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షపార్టీ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడుతూ హైడ్రా పేరుతో కూల్చివేతలు జరుగుతున్నాయి. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధినే తాము చేసిన అభివద్ధిగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, సోదా కిరణ్, బొంగు అశోక్‌యాదవ్, రాజునాయక్, విక్టరీబాబు, రాజేందర్, కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, నార్లగిరి రమేష్, నాయీముద్దీన్, సుంచు కృష్ణ, బండి రజినికుమార్, సదాంత్, పున్నం చందర్, హరినాథ్, ప్రణయ్, రవీందర్ గౌడ్, బాబు, మహేష్, రఘు, దేవమ్మ రంజిత్, వీర స్వామిలు పాల్గొన్నారు.

వైద్యం పేరుతో దోచుకుంటున్న ప్రైవేటు హాస్పిటల్స్‌పై చర్యలేవి

- హాస్పిటల్ బిల్డింగ్ అనుమతులు, ఫైర్ సేఫ్టీ నామ మాత్రమే
- పార్కింగ్ రోడ్ల విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్
- డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ సయింంనగర్

వైద్యంపేరుతో వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ను దోచుకుంటున్న హనుమకొండ నగరంలోని ప్రైవేట్ హాస్పటల్‌పై చర్యలేవని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్లో శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ నగరంలో ప్రవేటు హాస్పటల్ చాలావరకు బిల్డింగ్ పర్మిషన్లు, ఫైర్‌సేఫ్టీ, పార్కింగ్ కూడా నామాత్రంగానే ఉన్నాయని, కొన్ని హాస్పిటల్ అయితే పరిమిషన్లకు పూర్తిగా విరుద్ధంగానే నడుపుతున్నారని, వీటిపై చర్య తీసుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం, టెస్టులు, స్కానింగ్‌ల పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేటు హాస్పటల్లో ఫీజులు నియంత్రణకు చట్టం లేకుండా పోయింది, ప్రభుత్వం కనీస ఫీజులను నిర్ణయించాలని, ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో కూడా పొందపరచడం లేదని, ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకొని, హాస్పిటల్ కు వచ్చే రోగులను దోచుకుంటున్నారున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బంధన్ హాస్పిటల్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు

హనుమకొండ నగరంలోని బస్టాండ్ దగ్గర ఉన్న బంధన్ ప్రైవేట్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుపతి ప్రశ్నించారు. హాస్పటల్లో వైద్యం వికటించి తీవ్ర ఇబ్బందులుపడ్డ జర్నలిస్ట్ కృష్ణ రూ.14 లక్షలు ఖర్చు పెట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. దీనికి కారణమైన బంధన్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులకు ఎందుకు అంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో దానికి ఉదాహరణ ప్రధాన్ హాస్పటల్ అన్నారు.

రోగుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, ని బంధనలు పాటించని ప్రధాన్ హాస్పిటల్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కా ర్యదర్శి ఓర్సు చిరంజీవి, ఎన్.మౌనిక, నాయకులు ఎస్.కర్ణాకర్, రాజు, సమ్మ య్య, అశోక్, ఎం.సతీష్, జె.కుమారస్వామి, అనీల్, రవితేజ రాజేందర్ పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ఎస్ఆర్ వర్సిటీ విద్యార్థులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామశివారులో హన్మకొండ- కరీంనగర్ ప్రధాన రహదారిలోని ఎస్ఆర్ యూనివర్సిటీలో గంజాయి సేవిస్తూ నలుగురు విద్యార్థులు పట్టుబడ్డారు. హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లోని ఎస్ఐ శీలం రవి సిబ్బందితో తనిఖీ నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి సేవిస్తున్న నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారని సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపారు. వివరాల్లోరి వెళితే ఎస్ఆర్ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వెనకాల నలుగురు విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేపట్టి శివసాయి, సాత్విక్ రెడ్డి, దినేష్, దక్షిరెడ్డి అనే నలుగురు విద్యార్థులను రెడ్‌హ్యాండెడ్ గాపట్టుకొని వారి వద్ద నుండి 24గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సేవించడానికి ఉపయోగించిన బాటిళ్ళను సీజ్ చేశారు.

ఎస్ఆర్ యూనివర్సిటీలో చదువుతున్న ఈ విద్యార్థులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

- వేలేరు ఎస్ఐ సురేష్



నవతెలంగాణ-వేలేరు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వేలేరు ఎస్ఐ ఎ. సురేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పీచరగ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ రైతులకు అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు వ్యవహరించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. తేమ పేరుతో గాని, వెయింగ్, మాయిశ్చర్ తదితర విషయాలలో రైతులకు నష్టంకలగకుండా అవగాహన పరచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

సహా చట్టంపై అధికారుల నిర్లక్ష్యం

- దరఖాస్తు చేసుకున్నా సమాచారం ఇవ్వని అధికారులు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టానికి అధికారులు తూట్లు పడుతూ సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట ఎంఈఓ కార్యాలయంలో జూలై 27న సహా చట్టం కింద దరఖాస్తు చేయగా, 60 రోజులు గడిచిన సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వటం లేదని, దీంతో హనుమకొండ డిఈఓ కార్యాలయంలో అప్పీలు చేశానని తెలిపారు. 30 రోజుల తర్వాత అప్పిలేట్ అధికారి తిరిగి అదే దరఖాస్తును మళ్లీ ఎంఈఓ కార్యాలయానికి బదిలీ చేస్తూ లేఖ పంపించారని, నెలలు గడిచిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారులపై చర్య తీసుకోవాలని, రాష్ట్ర సమాచార కమిషన్ను ఆశ్రయిస్తున్నట్లు సాంబయ్య తెలిపారు.

సెటిల్‌మెంట్లు చేస్తే పీడీయాక్ట్

- కేయూసి సీఐ రవికుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రౌడీషీటర్లు ఎలాంటి సెటిల్‌మెంట్లు చేసినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు శుక్రవారం కేయూ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా డివిజన్‌లోని రౌడీషీటర్లు పంచాయితీలు, సెటిల్మెంట్ లలో, తలదూర్చకూడదని, భూతగాదాలలో ఎట్టిపరిస్థితిలో కూడా పాల్గొన కూడదని, కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందంగా జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బంది, రౌడీ షీటర్లు తదితరులు పాల్గొన్నారు.

కులగణనను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్య, ఉపాధి సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకొవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన సర్వే తమసామాజిక,ఆర్థిక, రాజకీయ, భూమి, ఉపాధి, విద్య రిజర్వేషన్‌ల వల్ల లబ్దిపొందిన వివరాలు రాయించుకోవాలన్నారు. భూమి లేకపొవడం,భూమి వుండి పట్టాలు లేకపొవడం, అసైన్డ్ భూముల అన్యాక్రాంతం వివరాలని విధిగా నమోదు చేయించుకొవాలన్నారు. 56వ చివరి ప్రశ్నలో దళిత కుటుంబాలు ఎదుర్కొన్న కుల వివక్షదేవాలయాల ప్రవేశాల నిరాకరణ నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,గిన్నారపు శ్రీకాంత్ , మాదాసి కిరణ్, సుధాకర్, మాజీ సర్పంచ్ సాంబయ్య, గుండాల అర్జున్, మోహన్, మోహన్‌రెడ్డి, కరుణాకర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సుబేదారి

ప్రజాపాలనలో భాగంగా కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ జరిగిం ది. శుక్రవారం31వ డివిజన్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు



నవతెలంగాణ-ధర్మసాగర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరి అల్లుడు నజీర్, వల్లపురెడ్డి రామిరెడ్డి లపైన అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేదిలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని ముప్పారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ భూములపై అక్రమ పట్టాలు చేస్తున్నారని సరిమైన ఆధారాలు లేకుండా ప్రజల మెప్పుకోసం అసత్య ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు భాష, మాజీ సర్పంచ్‌లు చాడ నరసింహారెడ్డి,పెసరు రమేష్, మా జీ ఎంపిటిసిలు పెద్ది శ్రీనివాస్, నారాయణ, బుచ్చయ్యలు పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక సర్వే



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా అవార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ సామాజిక కుటుంబ ఆర్థిక సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం ఎన్యుమరేటర్లు ప్రతిరోజు పై అధికారులు చూపించిన పది ఇండ్లను ఎంపిక చేసుకొని ఇంటింటికి తిరుగుతూ కుటుంబ వివరాలను నమోదు చేశారు. అధికారులు చేస్తున్న సర్వేతో ప్రతి కుటుంబం వివరాలతో పాటు కుటుంబ ఆర్థిక స్థితిగతులు సైతం తేలిపోతున్నాయి. సర్వే వివరాలలో ప్రభుత్వం నుండి గతంలో పొందిన పథకాలు తెలవడంతో పాటు, నూతనంగా ఎవరెవరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలో ప్రభుత్వానికి పూర్తి వివరాలు వెల్లడవుతున్నాయి.

యాదవ సంఘం గంగారం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

అఖిల భారత యాదవ మహాసభ కాటారం డివిజన్ హడక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని గంగారం గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జిల్లాల ఒదన్నయాదవ్, అధ్యక్షులుగా బండి రాజేందర్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా జిల్లాల దేవేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కొట్టెకొల్ల శ్రీశేలం యాదవ్,కోశాధికారిగా ఏటేల్లి ఐలయ్య యాదవ్,సహాయ కార్యదర్శిగా మూడేతుల గౌరయ్య యాదవ్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్,అబ్బినేని ఐలయ్య యాదవ్,గడవేని దేవేందర్ యాదవ్, మోగిలి రాజ్ కుమార్ యాదవ్,ఆత్మకూరు కుమార్ యాదవ్ ,తొట్ల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

ఈ నెల 24,25న గోర్ మళావో-2024

విజయవంతం చేయండి : ఎంపీ బలరాంనాయక్



నవతెలంగాణ - ములుగు

ఏక్ వాత్, ఏక్ జాత్, ఏక్ సాత్ అనే నినాదంతో సేవా లాల్ మేరమ్మ యాడి చూపిన సన్మార్గంలో బంజారాలు అందరు కలసికట్టుగా వారి ఆశయాల కోసం పని చేయా లని, ఈ నెల 24, 25 తేదీలలో జరగబోయే అతి పెద్ద గోర్ మళావో-2024ను విజయవంతం చేయాలని మహ బూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం ములుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. బంజార బిడ్డలు పెద్ద ఎత్తున పాల్గొని గోర్ మళావో సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,బోడ కిషన్ నాయక్, పోరిక రాహుల్ నాయక్, పాల్టీయా సారయ్య, పోరిక రాజ్ కుమార్, పోరిక శ్యామల్ నాయక్, వినయ్, భూక్య రాజు, సంతోష్ నాయక్ వినాయక్ పాల్గొన్నారు.

నూతన సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలి



- మావోయిస్టు కదలికలపై నిఘా పెంచాలి
- ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్

నవతెలంగాణ -తాడ్వాయి

నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని, మావోయిస్టు కదలికలపై పూర్తి నిఘా పెంచాలని, గంజాయి రవాణా గుడుంబా తయారీ పూర్తిగా అరికట్టాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరు గురించి తెలుసుకొని రికార్డులను, స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ ఆయుధ సామాగ్రిని తదితర వాటిని తనిఖీ చేసి ఎస్పీ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని అన్నారు. ఫిర్యాదు దారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, గుత్తికోయ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్యవివాహాలు సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రజలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్, పస్రా సీఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం... ప్రాణదాతలుగా నిలుద్దాం..

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

















నవతెలంగాణ-టేకుమట్ల

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్దామని, ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి యువకులు, ప్రజలు రక్తదానం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన హాజరై రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా 100మంది రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. జన్మదిన వేడుకలకు విచ్చలవిడిగా ఖర్చులు పెట్టే బదులు తమ నాయకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు ప్రయాణికులకు పంపిణీ చేశారు. జిల్లా, మండల నాయకులతో పాటు గ్రామశాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోటంచలో దుప్పట్లు పంపిణీ

రేగొండ : మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కొడవటంచ గ్రామంలో ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కొడవటాంచ ఆలయానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేరుకోవడంతో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో మహేష్ సన్మానించి, కొడవటంచ ఆలయ జ్ఞాపికను అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. నాయినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పోటాపోటీగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటాంచ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. అవినీతికి పాల్పడనని, అవినీతికి పాల్పడ్డ వారిని క్షమించమని అన్నారు. కోటంచ అభివృద్ధికి రూ.12కోట్ల15 లక్షలు మంజూరు చేయించినట్టు తెలిపారు. పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, నాయకులు మోడం ఉమేష్‌గౌడ్, పున్నం రవి, పత్తి ప్రభాకర్, ఇప్పకాల నరసయ్య, ముల్కనూరి బిక్షపతి, మేకల బిక్షపతి, వీరేందర్, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ విగ్రహం వద్ద కేకును ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై కట్ చేశారు. యూత్ నాయకులు ఎమ్మెల్యేనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ముదురుకోళ్ల తరుణ్, కోయిల కార్తిక్, పున్నం ప్రవీణ్, కొమురాజు భాస్కర్, మేకల శివ, సామల సురేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రేగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బుగులోని జాతరను సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెంకోటి ఆధ్వర్యంలో జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు అంబాల రవీందర్, బండి కమలాకర్, కోశాధికారి రహీం, కార్యదర్శి బోయిని రాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి : ఇస్లావత్ దేవన్

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో 30వార్డులలో జన్మదిన వేడుకలను నిర్వహించామని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేలా పనిచేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, పైడిపల్లి రమేష్, కౌన్సిలర్లు కురిమిళ్ళ శ్రీనివాస రజిత, చల్లా రేణుక, పిల్లలమర్రి నారాయణ శారద, ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్ హారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి అశోక్ గౌడ్, బౌతు రాజేష్, బేతల్లి మధుకర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా కార్యదర్శి చిలకల రాయకుమురు, జిల్లా ఉపాధ్యక్షులు తాడుక కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోంరయ్య, టౌన్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కుమార్, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, రవి, నంద రాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ రవీందర్, కో ఆప్షన్ రాజ్ మహమ్మద్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం బుద్ధారం గ్రామంలో ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గణపురం మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాంబమూర్తి ఆలయంలో పూజలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, నాయకులు రాము, రవీందర్, సురేష్, అన్నారెడ్డి, రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఇల్లు నిర్మించి ఇచ్చిన కాంగ్రెస్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన వృద్ధురాలు సగులూరి వెంకటమ్మ ఇల్లు వర్షాకాలంలో తీవ్ర వర్షాలకు కూలిపోయింది. మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ నాయ కులకు తన బాధను విన్నవించగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ వెంటనే రూ.16000 తక్షణ సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేకులు వేసి, అట్టి ఇంటికి మరమ్మతులు చేయించారు. శుక్రవారం గృహప్రవేశం కార్యక్రమం చేపట్టారు. పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి సగులూరు వెంకటమ్మని ఇంట్లోకి తీసుకువచ్చి, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్వేకు అందరూ సహకరించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ అండగా నిలిచి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ సమగ్ర కుటుంబ సర్వే చేసిన కూడా ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నాయకులు కావాలని కుటుంబ సర్వేపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, జిల్లా నాయకులు వేల్పుగొండ పూర్ణ, గ్రామ అధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య, కాసర్ల రాంబాబు, బండమీది అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎస్సై వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకను ములుగు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావును కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ ఎస్ఐ వెంకటేశ్వరరావు శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ మహమ్మద్ పాషా, మాజీ ఎంపీటీసీ, పార్టీ నాయకులు రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



2024- 25 ఆర్థిక సంవత్సర లక్ష్య సాధనపై చర్చ


ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీఎం(పిపి)మనోహర్



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను యాజమాన్యం భూపాలపల్లి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యసాధనపై శుక్రవారం చర్చ జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో జరిగిన చర్చా కార్యక్రమానికి ఏరియా జీయం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కార్పొరేట్ జీఎం(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) ఏ మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఏరియా లక్ష్యసాధనకు అవస రమైన బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ రిమూవల్, ప్రణాళికలు తదితర అంశా లపై చర్చించారు. ఉద్యోగులు, అధికారులు అంతా లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. లక్ష్యసాధనకు గనులకు అవసరమైన పరిక రాల సమాచారం, సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవింద్ర, కేటికే ఓసిటు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, ఏజీఎం ఎస్ జోతి, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(పర్సనల్) మారుతి, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఆదేశాల మేరకు వికలాంగుల జిల్లా అధ్యక్షులు కొడారి సారయ్య ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమ సం ఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుట్ల తిరుపతి శుక్రవారం తెలిపారు. మండల అధ్యక్షులుగా పిట్టల సాంబయ్య, దొంత రజిత, కేతిరి సదానందం, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల ఓదెలు, సహాయ కార్యదర్శిలుగా ఏమిటి అజిత్, చంద్రమౌళి కోశాధికారిగా పూశాల కుమార్, ప్రచార కార్యదర్శులుగా కల్వచర్ల రవి కుసుంబ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నల్మల రాకేష్, గుర్రపు గణేష్ ముద్దంగుల సుమలత, తక్కెళ్ళపల్లి సాయి, ముద్దంగుల కుమార్‌ను ఎన్నుకున్నారు. కాగా జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా కార్యదర్శి రాజ కొమురు, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ మండల అధ్యక్షులు అలకొండ కుమార్, కో ఆప్షన్ ఎండి రాజమహమ్మద్ తదితరులకు, నూతన మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

'బిర్సా ముండా' జీవితం ఆదివాసీలకు ఆదర్శం

- ఆదివాసీ ఉద్యోగుల సంఘం







నవతెలంగాణ - ములుగు

భగవాన్ బిర్సా ముండా జీవితం ఆదివాసీలకు ఆదర్శం అని ఆదివాసీ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా నాయకులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని అయనకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీషర్లపై తిరుగుబాటు చేసిన మొట్టమొదటి ఆదివాసి నాయకుడు బిర్సా ముండా అని అన్నారు. నాటి ఆదివాసి గూడాలలో ఉన్న ప్రజలపై టాక్స్‌లు వేయడాని వ్యతిరేకించాడని అన్నారు. విద్య ద్వారా ఆదివాసీలను క్రైస్తవ మతంలోకి మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంటే, ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను ఒక ప్రత్యేక మత విశ్వాసంగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారని అన్నారు. నవంబర్ 15 భగవాన్ బిర్సా ముండా జయంతిని జన జాతీయ గౌరవ దివస్‌గా గుర్తిస్తూ ప్రభుత్వాలు ఆదివాసీలను ఐక్యం చేసే కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు మంకిడి రవి, అన్నవరం రవికాంత్, దబగట్ల నారాయణ, కొప్పుల శివరాజ్, కురుసం అశోక్, పులుసే కార్తీక్, నల్లబోయిన రామయ్య, తోలెం నరసయ్య, కొమరం నగేష్, ఈక మనోజ్ ,కోరం భరత్ ,గొంది రాము, ఈసం కిరణ్, హరి కృష్ణ, విగ్నేష్, సారయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని సమ్మక్క బాలుర విద్యార్థి నిలయంలో, మేడారం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, ఆదివాసి ట్రైబల్ మ్యూజియంలో, ఊరట్టం బాలికల హాస్టల్‌లో బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 560 మంది పాల్గొన్నారు బిర్స ముండా జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియజేయజేశారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవర్చుకుంటే రాబోయే రోజులలో మంచి దేశభక్తుడుగా అవుతారని అన్నారు. వనవాసి కళ్యాణ పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు బిర్సా ముండా గురించి వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఆదివాసీ మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి, వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి మైపతి సంతోష్, వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : బీర్సా ముండాను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని పెసా గ్రామ కమిటీ కార్యదర్శి గండెపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీర్సా ముండా జయంతి సందర్భంగా జాతీయ గౌరవ దివాస్ వేడుకలను పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీర్సాముండా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై అనేక పోరాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కొప్పుల సరిత, ఈక మహాలక్ష్మి, జగన్నాథం నాగసాగర్, రాధిక, గంగా, సమ్మయ్య పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి : ప్రజా సంఘాలు నాయకులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రవ్యాప్తంగా కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిదికన కొనుగోలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరులో కొనుగోలు కేంద్రాన్ని సదర్శించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో 60లక్షల ఎకరాలకు పైగా వరి పంట సాగు చేశారన్నారు. నెల రోజుల నుండి ఈ ఖరీఫ్ సీజన్‌లో వేసిన వరి పంట చేతికి వస్తోందన్నారు. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను పేరుకు మాత్రమే ప్రారంభించారని అన్నారు. తేమ,తాలు తదితర కారణాలతో నెలలు గడుస్తున్నా పంలను కొనుగోలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిందన్నారు. బోనస్‌తో సన్న రకం వరిని కొనుగోలు చేస్తున్నారో? లేదో? తెలియకపోవడంతో రైతులు గందరగోళానికి గురివుతున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ, తాలు నిబంధనలు, అకాల వర్షాలు, అప్పులు, తదితర సమస్యల్లో ఉన్న రైతులను ఆసరాగా చేసుకొని దళారులు క్వింటాకు రూ.1700 నుండి మద్దతు ధరల లోపే కొంటూ దోచుకుంటున్నారని ఆరోపించారు. కొన్ని చోట్ల ధాన్యం భారీ వర్షానికి కొట్టుక పోయి నష్టం వాటిల్లిందన్నారు. గత రెండు నెలల నుండి ఎక్కడ చూసినా వరి ధాన్యం రాశులతో దర్శనమిస్తున్నామన్నారు. కల్లాలలో కొనుగోలుకు సిద్ధంగా ఉన్న సన్న రకం వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని, అన్ని రకాల ధాన్యంకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య, జంగా సత్యనారాయణ, గొట్టం ఎల్లయ్యతోపాటు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

ఘనంగా లక్ష దీపారాధన



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా లక్ష దీపారాధన నిర్వహించారు.కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రజలు పలు దేవాలయాల్లో దీపారాధన చేశారు.అందులో భాగంగా పట్టణ సమీపంలోని బాణాపురం శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయ ప్రాంగణంలో లక్ష దీపాల తో స్వామివారాలకు అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి భక్తుల పుష్కరస్నానాలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి శుక్రవారం మండలంలోని జీడికల్‌లో గుట్టపై స్వయంభుగా కొలువైన శ్రీరామ చంద్ర స్వామి కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గుట్టపై ఉన్న జీడిగుండం పాలగుండంలో పుష్కర స్నానాలు ఆచరించి కార్తీక దీపం ఆరాధనతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామచంద్రస్వామి దర్శించుకుని తమ మొక్కులను సమర్పించుకున్నారు ఈవో వంశీ రాములు సిబ్బంది మల్లేశం భరత్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నిరాధార ఆరోపణలు చేస్తే గుణపాఠం తప్పదు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాజకీయ అనుభవం, పాలనా దక్షత, ప్రజా నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలే తన్నితరిమే పరిస్థితి వస్తుందని మాట్లాడేముందు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజ య్య.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్ మాట్లాడుతూ నియోజక వర్గంలో మనుగడ కోల్పోయిన సంగతి మరచి మాజీ ఎమ్మెల్యే రాజయ్య అవాకులు, చవాకులు వాగుతున్నారని ధ్వజమెత్తారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీయని, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ ఒరవడితో సాగుతున్న రాజకీయ అపార అనుభవశాలి కడియం శ్రీహరిపై బురద చల్లే విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. జాఫర్ ఘడ్ మండలం కొనాయిచలంలో 24. 22ఎకరాల భూమిని తన అనుయాయులపై అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అందువల్లనే కదా.. డిప్యూటీ సీఎం పదవి ఊడిందన్న సంగతి మరవద్దని హితవు పలికారు. తక్షణమే నియోజక వర్గ కేంద్రంలో అంబేద్కర్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ లావణ్య, వైస్ ఛైర్మన్ నూకల ఐలయ్య పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, గన్ను నర్సింహులు, చింత ఎల్లయ్య, గట్టు రమేష్, కొలిపాక సతీష్, కోతి రాములు, బాలరాజు, రాజేష్ నాయక్, సింగపురం వెంకటయ్య, చిగురు సరిత, , గుర్రం రాజు, గోలి శ్రీనివాస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4కు ఎంపికైన బోడతండా విద్యార్థి



నవతెలంగాణ-కొడకండ్ల

కష్టపడితే సుఖం లభిస్తుంది ఎవరెస్టు శిఖరాన్ని అయినా ఎక్కువచ్చనే ఆదర్శానికి కొడకండ్ల మండలం కేంద్రం బోడతండాకు చెందిన భూక్య ప్రదీప్ గ్రూప్-4 కు ఎంపికై జనగామ జిల్లాలోని రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచాడు. ఆయన గ్రూప్-4 ఎంపిక కా వడంతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐలోని గుట్టపైన వెలిగిన అఖండ జ్యోతి



నవతెలంగాణ-ఐనవోలు

కార్తీకపౌర్ణమి సందర్భంగా గుట్టపైన అఖండ జ్యోతి ప్రజ్వలన ఘనంగా నిర్వహించారు. ప్రముఖ శైవక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు సహస్ర దీపాలంకరణ, జ్వాల తోరణం కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. శుక్రవారం ఉదయం నుండే మహిళలు అధిక సంఖ్యలో దేవాలయంలో దీపారాధనచేసి స్వామివారి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణదారు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ ఉప్పుల శ్రీనివాస్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు హన్మకొండకు పీసీసీ చీఫ్ మహేష్ రాక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పీసీసీచీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ నేడుహనుమకొండకురానున్నారు. ఆయనతోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి శనివారం నగరంలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులతో పాటు ముఖ్య నేతలతో పార్టీ కార్యక్రమాలపై మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష నిర్వహించనున్నారు. ఈనెల 19న సీఎం రేవంత్రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం ఉంది. అదే విధంగా మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఈమేరకు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని అందులో భాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలిపారు. అలాగే పార్టీలో అంతర్గతంగా ఉన్న ఇబ్బందులను సైతం సరిచేస్తానని స్పష్టంచేశారు.

జనగామ జిల్లాలో ఘరానా మోసం

- ఇంట్లో బాగుచేస్తానని చెప్పి రూ.55 లక్షలకు టోకరా
- పోలీసుల కస్టడీలో హిజ్రా నాగదేవి ?

నవతెలంగాణ-జనగామ

ప్రజల్లో ఇంకా మూఢనమ్మకాలు తొలి పోవడం లేదు. చేతబడులు, క్షుద్ర పూజలతో ఇంకామోసపోతూనే ఉన్నారు. ఇంట్లో దోషం ఉందని దోష నివారణ చేస్తానని చెప్పి హిజ్రా ఓ కుటుంబం వద్ద విడుతలవారీగా రూ.55 లక్షలు తీసుకొని ఉడాయించిన సంఘటన జనగామ పట్టణంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధిత కుటుంబం జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ పట్టణం వెంకన్నకుంటకు చెందిన ఒకరి ఇంట్లో దోషం ఉందని, ఈదోషాన్ని సరిచేస్తానని నాగదేవి అనే హిజ్రా నమ్మ పలికింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు విడుతల వారిగా హిజ్రాకు రూ.55లక్షలు ఇచ్చారు. తరువాత ఎలాంటి దోష నివారణ జరగలేదంటూ హిజ్రాను గట్టిగా ప్రశ్నించగా కేరళలో ఉన్న మా గురువు వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన హిజ్రా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించి ఆధారాలతో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని హిజ్రా నాగమణిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

దేశానికి సీపీఐ(ఎం) విధానాలే ప్రత్యామ్నాయం

- రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలకు పిలుపు
- డిసెంబర్ 27, 28తేదీల్లో జిల్లా మహాసభలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఐ(ఎం) పార్టీ, ఎర్రజెండా విధానాలే దేశానికి ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ స్పష్టం చేశారు. దేశంలో బీజేపీ,రాష్ట్రంలో కాంగ్రెస్‌పాలనపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభలు డిసెంబర్ 27,28న స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరగనునందున శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీభవనం వేదికగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ హాజరై మహాసభల లోగోను ఆవిష్కరించారు. గత మూడేళ్లుగా జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై, పార్టీ చేసిన పోరాటాలను, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మహాసభల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో నిలువ నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు ఉద్యమాలు నిర్వహించి పార్టీ ఆధ్వర్యంలో 3వేల మందికి ఇళ్ల స్థలాలు, గుడిసె లు ఏర్పాటు చేయించిన పార్టీ సీపీఐ(ఎం) అన్నారు.

కేంద్రంలో బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడాకంపెనీలకు అప్పనంగా కట్టబెడుతుందని ధ్వజమెత్తారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో మతఘర్షణలను రేకెత్తిస్తూ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. రాజకీయ ఆర్థిక పరిస్థితులను చూస్తే కమ్యూనిస్టులకు అనుకూల వాతావరణం ఉందన్నారు. రాబోయే రోజుల్లో సీపీఐ(ఎం) పార్టీ, ప్రజాసంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు, బలమైన ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభల్లో చర్చిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణాన్ని త్వరితగతిన మున్సిపాలిటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మహాసభల్లో సమస్యలపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జిల్లా వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, సానుభూతిపరులు, అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేసేందుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజుయాదగిరి, ఇర్రిఅహల్య, రాపర్తి సోమయ్య, ఎస్.రమేష్, బి.శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు మునిగెల రమేష్, కోడెపాక యాకయ్య బూడిద గోపి, భూక్య చందునాయక్, సుంచు విజేందర్, బోడ నరేందర్, బెల్లంకొండ వెంకటేష్, పి. ఉపేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, పొదల నాగరాజు, మండల కార్యదర్శులు సాదం రమేష్, జి మహేందర్, జి రాజు, బి.కరుణాకర్, కుర్ర ఉప్పలయ్య, సిద్దుల సుదర్శన్, చిలుముల్ల భాస్కర్, కత్తుల రాజు, టి.ఐలయ్య, ఎం.మహేందర్, బూశెట్టిరాంబాబు, జిల్లా, మండల కమిటీసభ్యులు. శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

లంబాడీల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తే ఖబడ్దార్

ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామినాయక్

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్రంలో ఫార్మా కంపెనీల పేరా లంబాడీల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తే ఖబడ్దార్ అని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన అజ్మీర స్వామి నాయక్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అజ్మీర స్వామినాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నియోజకవర్గం కొడంగల్‌లోని లెగిచర్ల గ్రామం చుట్టుపాటు సుమారు 5 తండాల నిరుపేద లంబాడి బిడ్డల వ్యవసాయ భూములను ఫార్మా కంపెనీలకుబలవంతంగా, దౌర్జన్యంగా లాక్కోవడానికి జరుగుతున్న ప్రయత్నంచేస్తున్నారన్నారు. అందులో భాగంగా అక్కడి ప్రజలు పార్టీలకతీతంగా వారి అభిప్రాయాలను తెలియజేసే క్రమంలో ప్రజలు సమావేశంలో తిరగబడ్డారని, అక్కడి ప్రజలను రెచ్చగొట్టి, ఆవేశానికి గురిచేశారని గిరిజనులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. వారిని పోలీస్ స్టేషన్లో థర్డ్ డిగ్రీ ఉపయోగించి, వారిపై అక్రమ కేసులు బనాయించి సుమారు 50 మందిని జైలుకు పంపడం ప్రజాస్వామికమన్నారు. హేయమైన చర్యగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

అలాగే ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి నిరుపేద లంబాడి బిడ్డలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా భూములను లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఇదే గనుక జరిగితే రాష్ట్రంలోని లంబాడీలను ఏకంచేసి ప్రాణత్యాగంకు వెనకాడకుండా ఉద్యమించి తమ భూములను కాపాడుకుంటామని తెలిపారు. ఫార్మా కంపెనీలతో ఒరిగేదేమీ లేదనే విషయాన్ని గ్రహించకుండా ఆయా కంపెనీలపేరా లంబాడి పేద ప్రజల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో పార్టీల గిరిజన నాయకులు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, కాలురామ్‌నాయక్, కొర్ర రాజేందర్‌నాయక్, చందునాయక్, ధర్మ బిక్షం, కొమురెల్లి, ధరావత్ రాజునాయక్, భూక్య రఘు, ధరావత్ శంకర్‌నాయక్,దేవి తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతంలోనే పాలకుర్తికి గొప్ప చరిత్ర : ఎమ్మెల్యే







- హరిహరుల క్షేత్రంగా సోమేశ్వరాలయం
- తెలంగాణలోనే మొదటి అఖండ జ్యోతి
- అఖండ జ్యోతిని వెలిగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

దక్షిణ భారతానికే హరిహరుల పుణ్యక్షేత్రంగా పాలకుర్తికి గొప్ప చరిత్ర ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యేదంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గిరి ప్రదక్షణతో పాటు లక్ష దీపోత్సవ కార్యక్రమంలో మహిళలతో పాల్గొని దీపాలను వెలిగించారు. అనంతరం ఘాట్‌రోడ్డు మీదుగా మెట్లమార్గంలో ఆలయ కొండపైకి వెళ్లి అఖండ జ్యోతిని ఉత్తరకాశి పీఠాధిపతి శ్రీశ్రీస్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతితో కలిసి వెలిగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణలో హరిహరుల పుణ్యక్షేత్రంశ్రీసోమేశ్వరలక్ష్మీనరసింహ స్వామి ఆలయకొండపై అఖండజ్యోతి వెలిగించడం రాష్ట్రంలోనే మొదటి ఆలయమన్నారు. దేశంలో అఖండ జ్యోతులను దక్షిణ భారతదేశంలో మూడు ప్రదేశాల్లో అఖండ జ్యోతిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో మొదటి ఆలయంగా కేరళరాష్ట్రంలోని శబరిమలై ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా రెండవ ఆలయంగా తమిళనాడులోని అరుణాచలేశ్వరాలయ కొండపై, మూడవఆలయంగా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి ఆలయం కొండపై కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ జ్యోతిని వెలిగిస్తారని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా హరిహరుల దివ్యక్షేత్రంలో అఖండ జ్యోతిని వెలిగించడంతోపాటు లక్ష దీ పోత్సవం నిర్వహించడం దక్షిణ భారతంలోని తెలంగాణ కే స్ఫూర్తిదాయకం అన్నారు.

పర్యాటక కేంద్రంగా పాలకుర్తి, వల్మిడి, బొమ్మెర గ్రామాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మరింత అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజంప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేవిధంగా చర్యలు చేపడతామని తెలిపారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పాలకుర్తి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి పర్యాటక కేంద్రంగా పర్యాటకుల కోసం మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయాల అభివృద్ధి ఉట్టిపడేలా కృషి చేస్తామన్నారు. పాలకుర్తి సోమేశ్వర ఆలయం కొండపై అఖండ జ్యోతి చుట్టూ 25 గ్రామాలకు దర్శనం ఇవ్వడం అభినందనీయమన్నారు. పండు గల సం దర్భంగా ఆలయాలను దర్శించుకోవడంలో భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆలయాల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

అఖండ జ్యోతి సందర్భంగా సందర్శకులు, కోలాట బందాలు, వాహన సేవకులు ఘనంగా స్వాగతం పలికారు. అఖండ జ్యోతి కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్‌కుమార్,ఎం. లింగారెడ్డి, సజన కుమార్,రాజులు పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, సూపరిండెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు, మాచర్ల పుల్లయ్య, మాజీ ఉప సర్పంచు మారం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్‌నాయక్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్, పెనుగొండ రమేష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు బండిపెళ్లి మణెమ్మ, లావుడియా భాస్కర్ నాయక్, లావుడియా మంజుల నాయక్, గోనె మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, కామారపు సునీల్, గుగులోతు కిషన్‌నాయక్, ఏలూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.





స్వచ్ఛ ఆటోడ్రైవర్‌పై దాడిచేసిన వారిని శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

స్వచ్ఛఆటో డ్రైవర్ వీరమొగిలిపై దాడి చేసిన బాబాయ్ హోటల్ యజమాని శివకృష్ణను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం స్వచ్ఛఆటో డ్రైవర్ వీరమొగిలి అనే కార్మికుడు హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ భీమారం మెయిన్ రోడ్డులో ఉన్న బాబాయ్ హోటల్‌లో చెత్త సేకరిస్తుండగా, ఆటోబండి తీసుకెళ్లి హోటల్ ముందుపెట్టి చెత్తవేయండి అని అడిగితే,అదే హోటల్ యజమాని బండి దిగివచ్చి చెత్త డబ్బా తీసుకెళ్లి పోసుకోమని అన్నాడు. ఆ కార్మికుడు మొగిలి బండి దిగి చెత్త డబ్బా తీసుకెళ్లడానికి పోతే, అది ఒక్కరికి తీసుకెళ్లడం సాధ్యంకాదని, మీ వర్కర్‌ని పంపిస్తే ఇద్దరం తీసుకెళ్లి బండిలో పోస్తామని చెప్పారు. హోటల్ యజమానికి, ఆటోడ్రైవర్ మొగిలికి మధ్య సంభాషణ జరుగుతుండగా, అక్కడ పనిచేసేవర్కర్ శివకృష్ణ వచ్చి దోశలు కాల్చే స్టీల్ గరిటెతో స్వచ్ఛ ఆటోడ్రైవర్ వీరమొగిలి తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్త స్రావమైంది. వెంటనే సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు సురేందర్, టి.ఉప్పలయ్య, బరుపట్ల మహేష్‌లకు సమాచారం అందించగా వారు వెంటనే కేయుసి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని సీఐ రవికుమార్‌కు చెప్పి కేసు నమోదు చేయాలని కోరారు. ఆటో కార్మికుడు వీర మొగిలిని వెంట నే చికిత్స నిమిత్తం ఎంజిఎం కు పంపించడం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్, టి.ఉప్పలయ్య, స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు మట్టెల సురేందర్, విజయ్‌లు కేయూసీ పోలీస్‌స్టేషన్ సిఐతో మాట్లాడుతూ ఈ మధ్య మున్సిపల్ కార్మికుల మీద అకారణంగా దాడులు జరుగుతున్నాయని చట్టపరంగా, కఠినంగా శిక్షించాలని కోరారు. మున్సిపల్ కార్మికులపై దాడులు చేసే ఎవరినైనా వదిలేది లేదని, చట్టపరంగా కఠినంగా శిక్షించేంతవరకు సీఐటీయూ మున్సిపల్ యూనియన్ పోరాడుతుందని, వెంటనే మొగిలిపై దాడి చేసిన శివకృష్ణను అరెస్టుచేసికఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి



నవతెలంగాణ-జనగామ

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ధర్తి ఆబాభగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్తి ఆబ జన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా రూ.6,900 కోట్ల పథకాల శుభారంభం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులతోకలిసి బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 70శాతం నిధులతోను, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులతో దేశంలోని 26 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 700 పైగా గిరిజన తెగల ప్రజల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన వసతులు చేపట్టాలని 79వేల 156 కోట్లతో 63 వేల843 గ్రామాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం లాంచనంగా ప్రారంభించిన విషయాన్ని తెలియజేశారు. రాష్ట్రంలోని జనగామ జిల్లాలో 7 మండలాలయిన జనగామ, నర్మెట, తరిగొప్పుల, చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల లను ఎంపిక చేశారని తెలిపారు. గిరిజనజాతి ఆత్మగౌరవం ఇనుమడింప జేసిన చైతన్య దీప్తి. ఆశాజ్యోతి... ధర్తి ఆబాభగవాన్ బిర్సా ముండా అన్నారు.

బ్రిటిష్ వారి ప్రాబల్యం ఉన్నప్పుడే విల్లంబులచే చిన్న కుగ్రామం నుండి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. గిరిజనాభివద్ధి కొరకు విశేష కషి సల్పిన బిర్సాముండ ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములు అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలన్నారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు, వసంత ఆలపించిన చైతన్య గీతాలు సభికులను అలరింప జేశాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ అధికారిణి ప్రేమకళ, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, డీఈవో రాము, కలెక్టర్ కార్యాలయం ఏఓ మన్సూరి, చేతివృత్తి సమన్వయ కమిటీ అధ్యక్షులు గోపి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీక వెలుగులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

పున్నమి చంద్రుడు వెలుగుల కాంతులకు కార్తీకదీపం ఒకటి కావడంతో పుణ్యక్షేత్రాలు దేదీప్యమానంగా వెలుగొందాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం మండలంలో పండగ వాతావరణం నెలకొంది.శివాలయాలు తెల్లవారుజాము 4:30నుండి విశేషపూజా కార్యక్రమాలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించా రు. మహిళలు దేవాలయాల్లో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. వాళ్ళు ఆలయాల్లో సత్యనారాయణ స్వామివ్రతాలు నిర్వహించారు. మండ లంలోని బననాగారం రామలింగేశ్వరాలయంకొడవటూర్‌లో ప్రసిద్ధి గాంచిన సిద్దేశ్వరాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండనగారంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాల్లో పూజారు లు భక్తులకు అర్చనలు నిర్వహించి ఆశీర్వాదాలు అందించారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా దండు సిద్దార్థ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సర్వపూర్ గ్రామ మాదిగ యువకెరటం దండు సిద్దార్థని గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దండు సిద్దార్థ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొంటానని రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయివరకు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషిచేస్తానని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను న్యాయ పరంగా పేద ప్రజలకు అందే విధంగా పోరాడుతానని అన్నారు. ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్‌మాదిగ, గౌరవ సలహాదారులు దండు మొగిలి, దండు సురేష్, దండు సుధాకర్ కు, సర్వపూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ వాహనాలను దుర్వినియోగం చేస్తే చర్యలు

108,102వాహనాల మేనేజర్ బత్తిని మహేష్

అత్యవసర వాహనాల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని 108, 102 అత్యవసర వాహనాలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల్లోని వైద్య పరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యానిన అందించాలని సూచించారు. ప్రభుత్వ వాహనాలను దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాద బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది అనుముల రమణ, ప్రవీణ్, 102 కెప్టెన్ బండపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కొలువులు సాధించిన అన్నా చెల్లెలు

నవతెలంగాణ-మరిపెడ

ఒకే ఇంటి నుండి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, తానంచర్లకు చెందిన అన్నా చెల్లెలు. మురారిశెట్టి నాగరాజు, మురారిశెట్టి రాజేశ్వరి ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అన్న నాగరాజు కానిస్టేబుల్, జెపిస్‌తో పాటు ఇండియన్ రైల్వేస్‌లో టి.సి ఉద్యోగం సాధించాడు. చెల్లి రాజేశ్వరి ఇటీవల ప్రకటించిన గ్రూప్-4లో ఉద్యోగం సాధించి, గ్రూప్-2కి సన్నద్ధం అవుతోంది. తన అన్న కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తను ఈ జాబ్ పొందానని రాజేశ్వరి గర్వంగా తెలిపారు. ప్రతీ కుటుంబంలోని ఆడపిల్లలను చదివించాలని, వారికి ఉన్నత చదువులు అందించాలని తల్లి ఉపేంద్ర తెలిపారు. దీంతో గ్రామస్తులు, స్నేహితులు అన్నా చెల్లెళ్లను ప్రశంసిసంచారు.



16, 17న డోర్నకల్‌లో సీపీఐ(ఎం) మహాసభలు

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ మండల కేంద్రంలో ఈ నెల 16, 17న నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని హమాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న కోరారు. శుక్రవారం మానుకోటలోని జీకే కోల్డ్ ఆవరణలో హమాలీ సంఘం పట్టణ సమావేశం బత్తుల వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కుమ్మరికుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ హమాలీ కార్మికులుగా మిల్లులో, వ్యవసాయ మార్కెట్‌లో, పత్తి మిల్లులో, కోల్డ్ స్టోరేజ్లలో హమాలీలుగా పని చేస్తున్నారని, కార్మికుల కోసం ప్రభుత్వాలు ఎన్ని మారినా హమాలీ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బిల్డింగ్ రంగం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



సెల్ టవర్ పర్మిషన్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని ఆర్టీసీ కాలనీ 15వ వార్డు గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన అనుమతి లేని గృహ నిర్మాణానికి పైన అక్రమంగా ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణం కోసం ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యకర్తల బృందం సెల్ టవర్‌ను సందర్శించి మాట్లాడారు. అనుమతి లేకుండా నాసిరకంగా నిర్మించిన భవనంపై సెల్ టవర్ నిర్మించడం ప్రమాదకరంగా ఉందన్నారు. 5జి సెల్ టవర్‌ను నిర్మించడం వల్ల స్థానికులు రేడియేషన్‌కు గురై అనారోగ్యం బారిన పడునున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సమ్మెట రాజమౌళిచ చీపిరి యాకయ్య, భాగ్య, తోట శీను, పుల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరేష్‌చారి పాల్గొన్నారు.



గుప్తనిధుల కోసం తవ్వకాల కలకలం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కోటగడ్డ సమీపంలో బయ్యారం పెద్ద చెరువు కట్టపై మైసమ్మ దేవుని విగ్రహం వద్ద గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జెసిబితో కట్టపై గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపి గుంతలను పూడ్చి యధావిధిగా చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయని సమీప గ్రామస్థులు గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి కావడంతో మైసమ్మ తల్లి వద్దకు పూజల కోసం వచ్చిన వారికి ఈ సంఘటన కనబడడంతో చెరువు కట్టపై గుప్త నిధులు తీసుకుపోయినట్లు తెలుస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. నిధుల తవ్వకాలకు వచ్చిన వారు మైసమ్మ తల్లి నాలుగు మూలల పసుపు, కుంకుమ, తెల్లఆవాలు, నిమ్మకాయలతో పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. దీంతో కోటగడ్డ దాని చుట్టు పక్కల గ్రామ ప్రజలు, స్థానికులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. ఘటన స్థలాన్ని క్రైం సీఐ హత్తిరాంనాయక్, ఎస్ఐ తాహిర్‌బాబా, పోలీస్ సిబ్బంది పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా గురునానక్ జయంతి

నవతెలంగాణ-మరిపెడ

సిక్కు మత వ్యవస్థాపకుడు మతగురువు గురునానక్ జయంతి కార్తీక మాస సందర్భంగా వారి శిశువులు 555వ జయంతి పట్టణంలోని ఆర్‌అండ్ బిగెస్ట్ హౌస్ శుక్రవారం నిర్వహించారు. ఆయన జ్ఞాపకంగా సాధువులు కత్తులతో సాధనాలు చేశారు. ఈ సందర్భంగా పేదలకు మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోద్‌సింగ్, దేవేందం సింగ్, భూక్య బాలాజీసింగ్, కొండయ్య నాయక్‌సింగ్, సుఖ నాయక్‌సింగ్, రమేష్ నాయక్‌సింగ్, వెంకన్న నాయక్‌సింగ్, సహిదు భగత్ సింగ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు సుధాకర్ నాయక్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



పుస్తక పఠనంతో మానసిక పరిణతి పెంపు

జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్

నవతెలంగాణ-మహబూబాబాద్

57జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'పుస్తక ప్రదర్శన' ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పుస్తకం ప్రియతమ నేస్తం' అని అన్నారు. పుస్తకం పఠనంతో విలువలు, మానసిక పరిణతిని పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకం చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు జి విజయేందర్, సీహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి అశోక్, అనిల్, సతీష్, గ్రంథాలయ పాఠకులు సాహితీవేత్తలు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.



కలం కార్మికుడికి సహాయ సహకారాలు అందజేయాలి

మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుట్టయ్య

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/నెల్లికుదురు

నవతెలంగాణ పత్రిక సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల చంద్రమౌళి కిడ్నీ సమస్యతో హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ శుక్రవారం ప్రమార్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా కలం కార్మికుడిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ప్రజా సమస్యలు వెలికితీస్తూ అందరికీ సహాయం చేసే చంద్రమౌళి అకస్మాత్తుగా అత్యవసర చికిత్సపొందాల్సి రావడం దురదష్టకరమని, అతని చికిత్స నిమిత్తం మండలంలోని ప్రముఖులు సాయం చేయాలని కోరారు.



పోరాట యోధుల కలలను యువత నెరవేర్చాలి

బిర్సా ముండా కలలను సాకారం చేయాలి

ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహావ్యక్తి అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని ప్రధాన సమావేశ మందిరంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను నిర్వహించగా రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలిసి బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ 20ఏండ్ల గిరిజన యువకుడు ప్రపంచాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, గిరిజనుల జీవన విధానం సంస్కృతి హక్కులు పరిరక్షణ కోసం పోరాటం చేసిన మహా వీరుడు బిర్సాముండా అని కొనియాడారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ అడవి, భూమి, నీటిపై ఉన్న సర్వహక్కులు వాటిని కాపాడుకోవడం కోసం వాటి పరిరక్షణ కోసం పోరాటం చేసి, చోటా నాగపూర్ అనే కౌలు చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. వనజాతి-జనజాతి - మన గిరిజన జాతి అని వారి హక్కుల కోసం పోరాడాడని అన్నారు. గిరిజన అభివద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థుల నత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదా, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి ఎర్రయ్య కలెక్టరేట్ పరిపాలనాధికారి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మానుకోట అంబేద్కర్ సెంటర్లో...



గిరిజనులపై దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు బిర్సా ముండా స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాడాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని అంబేద్కర్ సెంటర్లో దళిత గిరిజన విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు గూడ రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, నాయకులు పైనుల యాకయ్య సత్యనారాయణ, మోహన్‌నాయక్ , వెంకన్న కామ్లానాయక్, అజ్మీర వీరునాయక్ పాల్గొన్నారు.

కొత్తగూడ : మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ మీటింగ్ హాల్‌లో ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని నిర్వహించారు. అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు దాట్ల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ముందుఉగా బిర్స ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు పూనెం సందీప్, మల్లెల సారయ్య, మల్లెల రాము, సిద్ధబోయిన భాస్కర్, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు వట్టం సాయిల్ వాసం వీరస్వామి, సిద్ధబోయిన బిక్షం, వాసం కిసేందర్, రేగ రమేష్, వట్టం రామచందర్, తాటి సుదర్శన్, గట్టి సమ్మయ్య వజ్జ సారయ్య, సోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థునిలకు పెయింటింగ్, వ్యాసరచన, ఉపన్యాసం, నత్యాలు, స్కిట్, డ్రామా పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

గూడూరు : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను గూడూరు మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, ఆదివాసీ సంఘాల జిల్లా కన్వీనర్ కొట్టెం ముఖర్జీ, మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, ఈసం మల్లిఖార్జున్, కొట్టెం వజ్జయ్య, రేగ వజ్జయ్య, బిజ్జ నరసింహారావు, రేగ విఘ్నేశ్వర్, దారం ఉదయ్ పాల్గొన్నారు. మండలంలోని మచ్చర్ల (పాటిమీది గుంపు) ప్రభుత్వ పాఠశాలలో బీర్సా ముండా 150 వ జయంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ల వెంకన్న, మండల కార్యదర్శి సుంచ బాలయ్య, ఉపాధ్యాయులు డి.ఎస్.పి మండల కన్వీనర్ జల్లి యాకయ్య, ఈసం వెంకన్న, ఈసం అశోక్, కొట్టం వెంకన్న, ఈసం పాపారావు, ఏకాంతం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ఆదివాసీ ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి తన జీవితాంతం బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడిన వీరుడు భగవాన్ శ్రీ బిర్స ముండా అని మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం బిర్సాముండా 150వ జయంతిని పురస్కరించుకొని తొర్రూరు మండల విద్యా వనరుల కేంద్రంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు నాగ మల్లయ్య, కే బిక్షపతి, జి కిషన్ నాయక్, టి రాములు, రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది వి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గార్ల : బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జల్, జంగిల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసులతో ఉల్గులాన్ పోరాటం నడిపిన బిర్సాముండా ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఎఐటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు అన్నారు. ఆదివాసి ప్రజల పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలను మండలంలోని చిన్నకిష్టాపురం, నగరం గ్రామాలలో శుక్రవారం ఎఐటిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో లక్ష్మీనారాయణ, శాంతమ్మ, వెంకటమ్మ, రమేష్, మంగయ్య వెంకటేశ్వర్లు, క్రాంతి, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాసోత్సవాలు





భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

మరిపెడ శివాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విఫ్ దంపతులు

నవ తెలంగాణ-మరిపెడ

కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఆయా ఆలయాల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.. మండల కేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, ఆయన సతీమణి డాక్టర్ ప్రేమీల దంపతులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, నాయకులు చాపల శ్రీనివాస్‌రెడ్డి, నరసింహరెడ్డి, నరేష్‌రెడ్డి, రవి కిరణ్, తదితరులు ఉన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయం గుట్టపై కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పుణ్య స్థానాలు ప్రత్యేక పూజలతో ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శివనామ హోమంతో ఆలయం మారుమోగింది. ఆలయ పూజారి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు. మండలం నుండి అనేకమంది భక్తులు కందికొండ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వందనాదిగా తరలి వెళ్లారు.

తొర్రూరు : పట్టణంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా స్థానిక హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములల్లో, కార్తీకమాస వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానాన్ని ప్రారంభించారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డికి పూర్ణకుంభాలతో ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయఅభివద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు తిరునగరి కృష్ణమాచార్యులు ప్రత్యేక వ్రతాలను చేయించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం వజనపల్లి శ్రీధర్-కవిత దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

గార్ల : మండలంలోని వివిధ గ్రామాలలో కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం అయా గ్రామాలలో ఉన్న వివిధ ఆలయాలలో భక్తులు, ముఖ్యంగా మహిళలు దీపాలను వెలిగించి పరమ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో ఉన్న తులసి చెట్ల వద్ద మహిళలు 365వత్తులను నేతితో వెలిగించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలి

తొర్రూరు వైద్యాధికారి జ్వలిత

నవతెలంగాణ-పెద్దవంగర

క్షయ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందించే మందులతో పాటుగా, పౌష్టికాహారం తీసుకోవాలని తొర్రూరు వైద్యాధికారి జ్వలిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు లయన్స్ క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ..క్షయవ్యాధి పట్ల ఆందోళన అవసరం లేదని, వ్యాధి నివారణకు పూర్తి స్థాయిలో చికిత్స ఉందన్నారు. వ్యాధి సోకిన వారికి మందులు, పౌష్టికాహారాన్ని ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందన్నారు. క్షయవ్యాధి సోకిన వారెవరూ భయపడకుండా వెంటనే చికిత్స మొదలు పెట్టాలని కోరారు. ఎవరైనా రెండు వారాల నుంచి దగ్గు, జలుబు, కళ్లెలో రక్తం పడటం, చాతీలో అసౌకర్యం, బరువు తగ్గటం వంటి లక్షణాల్లో ఏ ఒక్క లక్షణం ఉన్నా సరే సమీపంలోని పీహెచ్‌సీకి వెళ్లి కళ్లె పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రతి నెల ఆర్థికసాయం కూడా అందజేస్తుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం అందించడానికి లయన్స్‌క్లబ్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. లయన్స్ క్లబ్‌తో పాటుగా ఇతర స్వచ్ఛంద సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి ఏదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, జలగం సతీష్, ఆశా కార్యకర్తలు బొమ్మెర కవిత, సునిత తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఇనుగుర్తి



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను అన్నదాతలు గమనిస్తున్నారని, వారిని నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ప్రజాపాలన ప్రభుత్వం అని చెప్పి మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని చిన్ననాగరం గ్రామంలో గురువారం ఐకెపి కేంద్రాన్ని ప్రారంభం సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తమ ప్రభుత్వంలో రైతును రాజు చేస్తామని ఆయన మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు చెప్పే కాకమ్మ కథలు నమ్మడానికి రైతులు సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో రైతులను రాజు లాగా చేసి, రైతు ప్రభుత్వంగా పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి పంటకు క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు సన్న రకం వడ్లకు బోనస్ అని మాట మార్చి తెలంగాణ రైతుల మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా సన్నా, దొడ్డు రకపు వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యునికి వినతి

నవతెలంగాణ-గూడూరు

కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఎస్సీ ఎస్టీ భూములను కబ్జా చేసిన భూ మాఫియదారులను కటకటాల్లోకి పంపించాలని, విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ ప్రజల ప్రజలకు పట్టా పాస్ బుక్కులు ఇప్పించి భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ గూడూరులో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతర నాయక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కత్తి వెంకన్న, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ వినతిపత్రం అందజేశారు. మహబూబాబాద్ కలెక్టర్ ఆఫీస్ పక్కన సర్వేనెంబర్ 263, పట్టా భూమిలో కత్తి ఎల్లమ్మ, కత్తి వెంకన్న, తన చేనుల్లో పని చేస్తుండగా అదే ప్రాంతానికి చెందిన కొందరు కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్లు పేర్కొన్నారు వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ భూములను అక్రమాలకు గురికాకుండా రక్షణ కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. మహబూబాబాద్ గిరిజన జిల్లాలోని కొంతమంది భూకబ్జాదారులు నకిలీ ధ్రువీకరణ పత్రాలను సష్టించి, అధికారులను ప్రలోభాలు పెట్టి లక్షల రూపాయల ఆశ చూసి అక్రమంగా అనుమతులు పొందారని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తక్షణమే స్పందించి జిల్లాలోని గిరిజన అక్రమాల గురికాకుండా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



టూరిజం చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూనాయక్ ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయనకు ఆహ్వానం పలికారు. కురవి మండలం కందికొండ కందగిరి నరసింహస్వామిగుట్ట జాతరకు సందర్శన, పరిశీలించడానికి వచ్చిన రమేష్‌రెడ్డికి ఆయన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



'మంత్రి తుమ్మల' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కో-ఆపరేటివ్, చేనేత, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి తుమ్మల నాగేశ్వరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకుబ్‌పాషా, నాయకులు భూక్య బాబులాల్, అవదుర్తి రాము, పారా శ్రీశైలం, కోళ్ల రిత్విక్, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కుక్కమూడి సురేష్(30) అనే వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కుక్కమూడి సురేష్ రెండేండ్ల క్రితం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. బంధువులు చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ధరణి హాస్పిటల్‌కు తరలించారని, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సురేష్ మృతి చెందినట్టు తెలిపారు. సురేష్ ఆత్మహత్యకు కొత్తపేట, గంధంపల్లికి చెందిన ఒక వ్యాపారస్తుడి బెదిరింపులే కారణమని చివరి వాగ్మూలం ఇచ్చాడని వారు తెలిపారు. ఈ ఘటన పై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై తిరుపతి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
శనివారం నవంబర్ 16, 2024

నిషేధిత గంజాయి అమ్మినా, వినియోగించినా చర్యలు

ములుగు డీఎస్పీ నలువల రవీందర్



నవతెలంగాణ- ములుగు

వ్యాపారులు దుకాణాలలో నిషేధిత గంజాయి ఎవరైనా కలిగి ఉన్న, అమ్మిన, ఉపయోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు డీఎస్పి నలువల రవీందర్ హెచ్చరించారు. ములుగు పట్టణంలోని అనుమానిత కిరాణా షాప్ లలో గంజాయి గురించి నార్కోటిక్ డాగ్ తో శుక్రవారం తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ములుగు సిఐ శంకర్, ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్ రావు లు డాగ్ తో పాటు డాగ్ హాండ్లర్, ములుగు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ- ములుగు

గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు గ్రంథాలయ జిల్లా గంధర్వ సంస్థల కార్యదర్శి అలివేలు పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం ములుగులో శుక్రవారం బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సమ్మక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది బిలియన్ గ్రామర్ స్కూల్ విద్యార్థి విద్యార్థునులు, లైబ్రరీని సిబ్బంది పాల్గొన్నారు.



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్రంథాలయలు విజ్ఞాన భాండాగారాలు అని మైనారిటీ పాఠశాల ఉపాధ్యాయుడు రవీంద్రనాథ్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. మైనారిటీ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. పుస్తక పఠనం అలవర్చుకుని ఉన్నత స్థాయిలోకి ఎదగాలని అన్నారు. గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను చదవాలని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, డిక్షనరీలు పోటీ పరీక్షల పుస్తకములు, ఆధ్యాత్మిక పుస్తకములు, నవలలు, కథల, సాహిత్య పుస్తకాలు, తదితరవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది టి. చంద్రమౌళి, ఈ.శారద, పి.రవీందర్, బి.రాకేష్ కె.మంజుల, గ్రంధ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు వాలీబాల్ పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో యువనేస్తం స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాత్రేవుల నవీన్‌యాదవ్ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరిక, మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని పెంపొదిస్తాయని అన్నారు. క్రీడాకారులకి ఏ అవసరం వచ్చిన యువనేస్తం స్వచ్ఛంద సంస్థ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన పట్టణ అధ్యక్షుడిగా బి నరేష్‌నాయక్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సేవాలాల్ సేన భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడిగా బానోతు నరేష్ నాయక్‌ను ఎన్నుకున్నట్లు భూపాల్‌పల్లి జిల్లా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్ష డు భూక్య సురేష్ నాయక్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ క్రీడా మైదానంలో సేవ లాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని పుల్లూరి రామయ్య పల్లి గ్రా మానికి చెందిన బానోత్ నరేష్‌నాయక్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేష్‌నాయక్ మాట్లాడుతూ... తన నియామకానికి సహక రించిన జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలు నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శారదభాయ్, చిట్యాల మండల అధ్యక్షులు రాజునాయక్, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

మాదిగ యువ సేన మండల అధ్యక్షులుగా ఎం రవితేజ



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలో మంథని రవితేజ మాదిగ ను శుక్రవారం మాదిగ యువ సేన మండల అధ్యక్షులుగా ప్రకటించినట్టు ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులూ మంద కుమార్ మాదిగ తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ దేశం లోనే మొదటిసారిగా చేసి తీరుతామని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పాడని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ... వర్గీకరణ చేయకుండా అడ్డుకట్ట వేస్తున్న మాలలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా ఆచార్య వినోబాభావే వర్ధంతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో శుక్రవారం భూపాలపల్లి సర్వోదయ మండలి జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆచార్య వినోబా భావే 42 వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వోధయ మండలి రాష్ట్ర కార్యదర్శి అకిరెడ్డి రాంమోహన్ రావు హాజరై మాట్లాడారు వినోభా భావే 1895న గాగోడే మహారాష్ట్ర లో సెప్టెంబరు 11 న జన్మించాడన్నారు. 21వ సంవత్సరం లోనే గాంధీ సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిడాడన్నారు. స్వాతంత్రం సాధించన తరవాత ఇక్కడ భూమి లేని పేదల స్థితిని చూసి చలించిన వినోభా భావే 1951 లో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించాడని అన్నారు. మొదటగా తెలంగాణ లోని నల్గొండ జిల్లా పోచంపల్లిలో వెధీర రామ్‌చెంద్రారెడ్డి అనే భూస్వామి వినోభా భావే పిలుచుకొని అందుకోని 100 ఏకరాల భూమిని ధళితుల పేరున ధానం ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఆచార్య వినోభా భావే 70వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 44 లక్షల ఏకరాలు భూమిని సేకరించి పేదలకు పంచాడన్నారు. 1982 నవంబరు 15న అన్న పానియాలు మాని తన 86వ సంవత్సరాలవయసులో మరనించాడాన్నారు. ఆయన ఆశయాలని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి తడక శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారగాని ఎల్లస్వామి గౌడ్, జిల్లా కోశాధికారి కాంతాల సమ్మిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ అన్వర్ పాషా, గంటా కొండల్ రెడ్డి, నిమ్మకంటి సంపత్, గుజ్జ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బుగులోని జాతరకు పోటెత్తిన సందర్శకులు

ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు
మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం లోని తిరుమలగిరి శివారులోని గుట్టల్లో శుక్రవారం స్వామి వారి దర్శనానికి సందర్శకులు పోటెత్తారు. గురువారం రాత్రి స్వామి వారు కొండపైకి వెళ్లడంతో జాతర ప్రారంభమైంది. తెల్లవారక ముందే భక్తులు గుట్టపై భారీగా బారులు తీరారు. కొండపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకొని తనివి తీర దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా అలివేలుమంగా పద్మావతి సమేతంగా బుగులోని వెంకటేశ్వర స్వామికి వంశీ అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లు వేదమంత్రోత్సవాల నడుమ పూజలు నిర్వహించారు. కొండపై ఎక్కేందుకు భక్తులు బారులు తీరారు. వెంకటేశ్వర స్వామి నిలిచిన ప్రాంతం పక్కనే ఉన్న కొండపై గండ దీపంలో నూనె పోసేందుకు పోటీలు పడ్డారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు చేసి గుట్ట పైకి చేరుకుని తలనీలాలు సమర్పించుకున్నారు. సుమారు లక్షమంది సందర్శకులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, జాతర కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు జాతరలో పారిశుద్య నివారణ చర్యలను



ఎప్పటికప్పుడు చేపట్టారు. తాసిల్దార్ శ్వేతరావు, ఆర్ఐ నరేష్ లు జాతరను పరిశీలించారు. జాతరకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు 10 రోజుల ముందు నుంచే ప్రభా బండ్లను తయారు చేస్తారు. తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్ల పల్లి, సుల్తాన్‌పూర్, జూబ్లీ నగర్ గ్రామాలకు చెందిన కొంతమంది ఏర్పాటు చేసిన ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా బుగులోని వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ చైర్మన్ రోంటల వెంకటస్వామి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడారు. వచ్చే జాతర నాటికి కనీవిని ఎరుగని రీతిలో బుగులోని గుట్టలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రావులపల్లి నుండి పాండవుల గుట్టకు, వెంకటేశ్వర్ల పల్లి, జగ్గయ్యపేట, తిరుమలగిరి గ్రామాల నుండి బుగులోని జాతరకు వచ్చే రహదారులకు ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు



చేపడుతామని అన్నారు. కొండపైకి ఎక్కేందుకు పెద్ద ఎత్తున మెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, నాయకులు నిమ్మల విజేందర్, గంగుల రమణ రెడ్డి, ఆకుతోటా తిరుపతి, పొనగటి బ్రహ్మం, చిగురు మామిడి కుమారస్వామి, మటికే సంతోష్, కట్ల చిన్ని, పాత పెల్లి సంతోష్, బండారి దేవేందర్, మొట్ట కిరణ్ పటేల్, బోయిని వినోద్, వావిలాల రమేష్, చల్లగురుగుల సుదర్శన్ తది తరులు పాల్గొన్నారు.

జాతరలో భారీ బందోబస్తు

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు. జాతరలో అడుగడుగునా పోలీసుల పహారా కనిపించింది. ఎటు చూసినా ఐదు కిలోమీటర్ల మేర రహదారుల వద్ద పోలీ



సులు బందోబస్తు నిర్వహించారు. సుమారు 100 మంది పోలీసులు జాతరలో బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. చిట్యాల, టేకుమట్ల, ఘనపూర్, మొగుళ్ళపల్లి ఎస్సైలు, రెండవ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

జాతరలో వైద్య శిబిరం

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు రేగొండ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరలో అనారోగ్యానికి గురైన భక్తులకు అప్పటికప్పుడు వైద్యం అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ విషు?వర్ధన్, పల్లె దావకాన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో ఘనంగా కార్తీక దీపోత్సవం



11వేల దీపాలు వెలిగించిన కోటగుళ్లు పరిరక్షణ కమిటీ
పోటెత్తిన సందర్శకులు
పలువురు ప్రముఖుల పూజలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని 11 వేల దీపాలను ఆలయంలో ఏర్పాటు చేసి వెలిగించడం జరిగింది. ఆలయంలో ఉదయం 5 గంటలకు గణపతి పూజ నిర్వహించిన అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ప్రజలకు ఆలయ అర్చకులు గంగాధర్, నాగరాజు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి మేడి జమ్మి మారేడు వృక్షాల వద్ద దీపాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 11 వేల దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. దీంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో ప్రకాశించి కనువిందు చేశాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులు, భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లలితాదేవి రాజ్యప్రసాద్ దంపతులు మహిళలకు వాయినాలు సమర్పించారు. దీపోత్సవ కార్యక్రమం సుమారు 3గంటల పాటు కొనసాగింది.

పలు ఆలయాల్లో

గణపురం మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం కార్తీకమాసం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కోటగుళ్ళు, రెడ్డి గుడి, శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం, బుద్ధారం లోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర ఆలయం, చేల్పూర్‌లోని శ్రీ సాంబశివ ఆలయంలోపూజలు చేశారు.



గాంధీ నగర్ ప్రభుత్వ భూమిలో ...

రియల్ దందా....!

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీ నగర్ గ్రామంలోని 205, 206 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో కొందరు దళారులు రియల్ దందా కొనసాగిస్తున్నట్టు సమాచారం. పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి 205 సర్వే నెంబర్‌లో ఏకంగా హద్దులు పాతి గుంటకు 20 లక్షల రూపాయల చొప్పున అమ్ముతున్నట్లు ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీనగర్ గ్రామం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న దృష్యా కొందరు దళారులు ముఠాగా ఏర్పడి రియల్ దందాను కొనసాగిస్తున్నారు. కొందరి చేతిలో ఉన్న ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి అందులో రియల్ దందాను కొనసాగిస్తున్నారు. వాస్తవానికి గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమే. ఈ భూమిలో ఏ ఒక్కటి కూడా రిజిస్ట్రేషన్ కాదు. కానీ కొందరు దళారులు దొంగ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు కూడా చేపిస్తున్నట్లు సమాచారం. గాంధీనగర్ గ్రామంలో ఇంత దందా జరుగుతున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. గాంధీనగర్ గ్రామం గుట్టపై వివిధ కార్యాలయాలు ఎడ్యుకేషన్ హబ్, ఇండస్ట్రియల్ పార్క్ తదితర అభివృద్ధి పనులు జరుగుతుండగా గాంధీనగర్ గ్రామం ఎంతో అభివృద్ధి చెందనుంది. దీంతో గాంధీనగర్ గ్రామం లో ఉన్న భూములను కొనుగోలు చేసేందుకు చాలా మంది మక్కువ చూపుతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న దళారులు విచ్చలవిడిగా ఇష్టమున్న ధరలకు ప్రభుత్వ భూమిని అమ్ముతున్నారు. గాంధీనగర్ మైలారం రెండు గ్రామాల మధ్యలో ఉన్న గుట్టపై దాదాపు వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిపై కన్నేసిన కబ్జాదారులు కాజేసే యత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కాళేశ్వరం ఆలయానికి సందర్శకుల తాకిడి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో కార్తీక శోభ సంతరించుకుంది. మూడు రాష్ట్రాల నుండి సందర్శకులు తరలి రావడంతో శుక్రవారం ఆయలం కిటకిటలాడింది. త్రివేణి సంఘంలో పుణ్య స్థానాలు ఆచరించి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముఖ్యంగా మహిళలు గోదావరి లో దీపాలు వెలిగించి హారతి ఇచ్చారు. దేవాలయంలో ఉసిరిక చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో ఏ మారుతి తెలిపారు. పలువురు ప్రముఖులు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు.

చివరి రోజు పంచ హారతి కార్యమ్రం

కార్తీక మాసం సందర్భంగా పంచరత్నాలలో భాగంగా చివరి చివరిరోజు శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు బయలుదేరి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరి నదికి పంచ హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఆకాశ దీపం వెలిగించి, అభిషేక మండపం వద్ద సామూహిక సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ప్రసాదంగా దేవస్థానం కార్యని ర్వహణాధికారి ఏ మారుతి, అర్చక స్వాములు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రా







మస్తులు, సేవా సమితి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం భక్తులు సుమారు 60వేల మంది వచ్చినట్లు అంచనా. కాగా వివిధ టికెట్లపై, ప్రసాదాలపై, వివిధ రకాల పూజలు అభిషేకాలు ఇతర కార్యక్రమాల ద్వారా సుమారుగా రూ.9 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ ప్రత్యేక పూజలు

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామివారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ సెక్రెటరీ శరత్ దర్శించుకున్నారు. ముందుగా వారికి అర్చకులు రాజగోపురం వద్ద నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ ఈవో ఏ మారుతి సన్మానించారు ఆయన వెంట స్థానిక గిరిజన అధికారులు ఆలయ సిబ్బంది ఉన్నారు.

మల్హర్‌రావు : మండలవ్యాప్తంగా కార్తీక మాసం చివరి సోమవారం రోజు కావడంతో ఆలయాల్లో సందర్శకులు కిటకిటలాడారు. మండల కేంద్రంలో ని వేంకటేశ్వర స్వామి, పెద్దమ్మతల్లి, మల్లారం, పెద్ద తూండ్ల గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో సందర్శకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టుకు సందర్శకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించి దీపోత్సవం చేశారు. తెల్లవారుజామునే పుణ్య స్థానాల ఆచరించి సందర్శకులు ఆలయాల్లో బారులు తీరాలి. శివనామస్మరణంతో దేవాలయాలు మార్మోగాయి. రాత్రివేళల్లో మహిళలు పెట్టిన ద్విపాలతో వెలుగులు విరజిమ్మాయి.

కార్తీకమాసం సందర్భంగా కిటకిటలాడిన ఆలయాలు





నవతెలంగాణ- తాడ్వాయి

మండలవ్యాప్తంగా ఆలయాలు కార్తీక మాసం సందర్భంగా కిటకిట లాడారు. సమీపంలోని అన్నారం నాగదేవత ఆలయం, కంఠమేశ్వర ఆలయంలో, పంబాపూర్ గ్రామంలో రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దీపాలు వెలిగించి దీపోత్సవం చేశారు.

ఏటూరునాగారం ఐటీడీఏ :

మండల కేంద్రంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామి, రామన్నగూడెంలోని శివాలయం, షాపెల్లిలోని రాజన్నగుట్ట వద్ద కార్తీక మాసం సందర్భంగా సందర్శకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు రాజ్‌కుమార్ పూజలు నిర్వహించారు. మహిళలు దీపాలను వెలిగించారు. ముళ్లకట్ట వద్ద గోదా వరి నది తీరంలో పుణ్యస్నానాలను ఆచరించి దీపాలు, ఉసిరి దీపాలు, కొబ్బరి దీపాలను వెలిగించి గోదావరిలో దీపాలను వదిలారు. దీంతో గోదావరి తీరం భక్తులతో సందడిగా మారింది. నాగులమ్మ దేవాలయాలు, నాగుపాము పుట్టల వద్ద నైవేద్యాలను సమర్పించారు.



ఉత్తమ పెసా గ్రామ పంచాయతీలుగా అఖినేపల్లి మల్లారం, పస్రా, రాయినీగూడెం

గ్రామ పెద్దలకు సన్మానం

నవతెలంగాణ- ములుగు

ఉత్తమ పెసా గ్రామ పంచాయతీ లుగా అఖినేపల్లి మల్లారం, పస్రా, రాయినీగూడెంలు ఎన్నిక కాగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల గ్రామ పెద్దలకు సన్మానం చేశారు. గిరిజన గౌరవ దినోత్సవ సమా రోహము భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జాకారం ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ లో జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎంపీ పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిసన్ సభ్యులు హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ హాజరైనారు. భగవాన్ బిర్సా ముండా దేశంలోని ఆదివాసీ ప్రాంతాలకు స్వయం పాలన కొరకు బ్రిటీష్ పాలకుల పై విరోచిత పోరాటం చేసి వీరమరణం పొదరన్నారు. ఆదివాసీ ల అభివృద్ధి కొరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలు ప్రారంభించారన్నారు. ములుగు జిల్లా లోని ఏజెన్సీ గ్రామ పంచాయతీ లను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గౌరవ పెద్దలు సన్మానించారు. ఉత్తమ పంచాయతీలుగా మంగపేట మండలం అఖినేపల్లి మల్లారం, గోవిందరావు పేట మండలం పస్రా, ములుగు మండలం రాయిని గూడెం గ్రామాలు ఎన్నికయ్యాయి. 100 శాతం ఆధార్, 100 శాతం, ఓడిఎఫ్, జనధన్ ఖాతాలు, ఆయుషమాన్ భారత్ లాంటి కార్యక్రమాలలో ముందంజలో ఉండడంతో గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శులను, పెసా మొబిలైజర్లను సన్మానించారు. డిపిఓ ఒంటెరు దేవరాజు, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, గ్రామ పెద్దలు పోతుబోయిన వెంకటేశ్వర్లు, వజ్జ లక్ష్మయ్య, పాయం నారాయణ, పంచాయతీ కార్యదర్శులు శరత్, ఆమనీ, గుంట శ్రీతేజ, మొబిలైజర్లు డబ్బుల ముత్యాల రావు, మడి సాయిబాబు, వజ్జ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం నవంబర్ 16, 2024
www.navatelangana.com

హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట గ్రామంలో మూడు వారాల క్రితం దారుణ హత్యకు గురైన ఆదివాసి యువకుడు గుమ్మడి మహేష్ మృతికి కారకులైన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్‌కు ఆయన స్వగ్రామం గూడూరులో శుక్రవారం కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వినతి పత్రం అందించారు. గత నెల అక్టోబర్ 20న గుమ్మడి మహేష్‌ను అతి కిరాతకంగా తన ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో గంధసిరి మంజుల, కృష్ణలతో పాటు మరి కోందరు వ్యక్తులు కలిసి హత్య చేశారని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వేడుకున్నారు. మహేష్ మృతికి గల కారణాలను తెలుకునేందుకు విచారణ నిమిత్తం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ సీతంపేట గ్రామానికి వస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మహేష్ సోదరుడు గుమ్మడి రాజు,మాజీ ఎంపిటీసి గుండె బోయిన నాగమణి, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, వీర్యానాయక్ తదితరులు ఉన్నారు.





అయ్యప్ప స్వాములకు ముస్లిం యువకుడు బిక్ష ఏర్పాటు

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో ఉన్న అయ్యప్ప గురుస్వామి యాదగిరి గోవర్ధన్ కుటీరంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా ముస్లిం యువకుడు సల్మాన్ వడ్డించి మతసామరస్యాన్ని ఘనంగా చాటారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోనే గత మూడేళ్లు నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నాని, ఈ ఏడాది కూడా భిక్షను ఏర్పాటు చేసినట్లు సల్మాన్ తెలిపారు.ఈ సందర్భంగా సల్మాన్‌ను అయ్యప్పస్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వామి యాదగిరి గోవర్ధన్, వాసం వీరాస్వామి,యాదగిరి కిరణ్‌కుమార్, మల్లెల వీరస్వామి, వట్టం సుదర్శన్, సురేష్, రాజన్న, నరేష్, సంతోష్, బబ్లూ పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ జిల్లాలో పిఏసిఎస్ ఐకెపి సెంటర్లు ప్రారంభించి 10రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని, వెంటనే కొనుగోలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసి 20 రోజులు దాటుతున్న కొనుగోలు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. వరి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టినప్పటికీ తేమ పేరుతో మిల్లర్లు కొనకపోవడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకే పంటను అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ ప్రకటించి సన్నాళ్లకే ఇస్తామనడం రైతులను మోసగించ డమేనన్నారు. సన్నాలోతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు తుమ్మనపల్లి సదా మోహన్ మరణించడంతో వారి కుటుంబానికి గ్రామ క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోసాని సంతోష్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భీముని జలపాతం అభివృద్ధికి కృషి చేస్తా





జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు

భీముని జలపాతం అభివృద్ధికి కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని సీతానాగారం, కోమలవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని జలపాతాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఎస్టి జాతీయ కమిషన్ సభ్యులకు జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్, డివిజినల్ అటవీశాఖ అధికారి చంద్రశేఖర్, గూడు అటవీ శాఖ అధికారి బి సురేష్ పూలబోకే అందజేసి స్వాగతం పలికారు. తదుపరి జలపాతం ప్రాంతంలో మొక్కలు నాటారు. భీముని జలపాతాన్ని సందర్శించారు. అటవీశాఖ అధికారులతో భీముని జలపాతం అభివృద్ధిపై సమీక్షించారు. జలపాతం అభివద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

'రైతుబంధు'ను వెంటనే అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, రైతులకు రైతుబంధు వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారు. శుక్రవారం స్థానిక లయన్స్ సేవా భవన్లో బూరుగు యాదగిరి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో ప్రతిపక్ష పార్టీల ఉద్దేశాలను కూడా తెలుసుకోవడం కోసం సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. మూసి ప్రక్షాళనలో పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమైతే నష్టపరిహారం కూడా చెల్లించాలన్నారు. సీపీఐ డిసెంబర్ 26 వరకు 99ఏండ్లు నిండి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దృష్ట్యా ఈ పార్టీ



శతజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపు కోవాలని సూచించారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు హోమా బిక్షపతి, మండల కార్యదర్శి బంధు మహేందర్, సహాయ కార్యదర్శి బోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూములను లాక్కునే ఆలోచనను విరమించుకోవాలి

ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

వికారాబాద్ జిల్లా లంగిచర్ల తదితర గ్రామాల రైతుల భూములను రైతులపై నిర్బంధం ప్రయోగించి లాక్కోవాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత మూడు రోజుల క్రితం ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ప్రభుత్వ అధికారులను గ్రామాలకు పంపిచగా ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని రైతులు తెగేసి చెప్పగా ప్రజాభిప్రాయానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ తదితర ప్రభుత్వ అధికారులకు రైతులకు మధ్య వాగ్వాదం జరిగినదన్నారు. ఈ వాగ్వివాదాన్ని సాకుగా చూపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం లంగిచర్ల రైతుల తదితర గ్రామాలపై అర్ధరాత్రి వేళ దాడులు చేస్తూ అనేకమంది రైతులను అక్రమంగా అరెస్టు చేసి భయానక



వాతావరణాన్నికి పాల్పడుతూ రైతులపై జరుగుతున్న అక్రమ అరెస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వెళ్లకుండా రైతు అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.



చలి షురూ...

పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

కమ్ముకుంటున్న పొగమంచు

అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భిన్న వాతావరణంతో మండలంలో అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. మండలం చుట్టూ అటవీ ఉండడంతో వర్షాలు సైతం పడుతున్న పరిస్థితి.మొన్నటివరకు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి కాగా ప్రస్తుతం చలి తీవ్రత మొదలైంది. రెండు మూడు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రివేళలో చలి ప్రభావంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పాల వ్యాపారులు, పేపర్ బాయ్ లు, పారిశుధ్య కార్మికులు వణికిపోతున్నారు. అయితే ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో చలి మరింతగా ప్రభావం చూపుతుంది. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురువడంతో రానున్న రోజుల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతలు..

వారం క్రితం వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్పైనే నమోదయ్యాయి. రెండు రోజులుగా క్రమంగా పడి పోతున్నాయి. బుధవారం జిల్లాలోని భీంపూర్ 25.6 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉషో?గ్రత నమోదైంది. రాత్రివేళలో శీతల గాలులు పెరగడంతో జనం గజగజ వణుకుతున్నారు.

స్వెట్టర్లకు పెరిగిన గిరాకీ...

చలి తీవ్రత పెరుగుతుండడంతో మంథని పట్టణంతో పాటు,భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వెలిసిన స్వెట్టర్ల దుకాణాలకు గిరాకీ పెరిగింది. మంథని అంబెద్కర్ చౌక్, శ్రీపాద చౌక్,ప్రధాన రోడ్డు ప్రాంతాల్లో ఈ దుకాణాలు వెలిశాయి. అలాగే ఆయా రాష్ట్రాల నుంచి పలువురు మండలంలోని గ్రామాల్లో తిరుగుతూ స్వెట్టర్లు, బ్లాంకెట్లను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం పెరిగిన చలి తీవ్రత నేపథ్యంలో చిన్న పిల్లలు, వ ద్ధులు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.